
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

మూసీ వెంట.. మసిబారిన బతుకుల ఆశ





మూసీ ప్రక్షాళనకు వెంటనే డిపిఆర్ ప్రకటించాలి
సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా కనువిప్పు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మూసి ప్రక్షాళనకై డిపిఆర్ ప్రకటించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. మూసి ప్రక్షాళన చేస్తున్నామని చెప్పడం తప్ప కార్యచరణ అమలు కాలేదు. మల్లన్న సాగర్ ద్వారా 5 టీఎంసీ నీటిని హైదరాబాద్ కు తరలించి హిమాయత్ సాగర్, గండిపేట చెరువులు నింపి క్రింది ప్రాంతాలకు కష్ణా గోదావరి నీటిని ఇస్తామని ప్రభుత్వం చెబుతుంది కానీ ఇప్పటివరకు స్పష్టత లేదు.. నిధులు కేటాయించలేదు.. యాదాద్రి భువనగిరి అభివద్ధి కోసం మూసి ప్రక్షాళన చేయాలి. ప్రక్షాళన కేవలం హైదరాబాద్ కి పరిమితం చేస్తారా? హైదరాబాదులో 10 కిలోమీటర్లు. ప్రక్షాళన చేసి వదిలేస్తామంటే ఊరుకునేది లేదు. ఉమ్మడి జిల్లా పరిస్థితి ఏంటని ఇప్పుడు వరకు ప్రభుత్వానికి ప్రణాళిక లేదు. నిధులు కేటాయించిన దాఖలాలు లేవు, మూసీ నది కలుషితం చేస్తున్న పరిశ్రమలపై నేటి వరకు చర్యలు తీసుకోలేదు. కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదు. యాదాద్రి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్ని ఎస్టీపీలు మురుగు నీటిని శుద్ధి చేసేందుకు ఏర్పాటు చేస్తారో స్పష్టం చేయాలి. పరివాహక ప్రాంత కాలువలను గోదావరి నది నీటితో అనుసంధానం చేయాలి.

బడ్జెట్లో నిధులు కేటాయించేనా..?.
ముఖ్యమంత్రి గారూ.. మూసీ చుట్టూ మీ పాదయాత్ర.. ఎప్పుడు.?

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి.

ఒకప్పుడు వరప్రదాయినిగా భావించినమూసీనది నేడు దుఃఖదాయినిగా మారింది. మూసీ నదికి ఐదు ఫీడర్ ఛానల్ ద్వారా పిల్లాయిపల్లి కాలువ, మూసీ నది కాలువ, భీమ లింగం కాలువ, ధర్మారెడ్డి పల్లి కాలువ, ఆసిఫ్ నగర్ కాలువ తో ముడిపడి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పోచంపల్లి భువనగిరి చౌటుప్పల వలిగొండ, రామన్నపేట మోత్కూర్, ఆత్మకూర్‌లతోపాటు నల్లగొండ జిల్లాలో చిట్యాల నార్కట్ పల్లి ,కట్టంగూర్ నకరేకల్ కేతేపల్లి శాలిగౌరారం వరకు ఉంది.

కాలకూట విషంగా మూసీ..

40ఏండ్ల క్రితం ఎంతో స్వచ్ఛతనుసంతరించుకున్న మూసీనీరుఇప్పుడెందుకు కాలకూట విషంగా మారింది.ప్రతిరోజు మూసీలో వందలాది పరిశ్రమలవ్యర్థాలు, రసాయన పదార్థాలు కలుస్తున్నాయి.ఫార్మా కంపెనీలు ఇష్టానుసారంగా వదిలిన ఔషధవ్యర్థాలు, పటాన్ చెరువు, జీడిమెట్ల, నాచారం పారిశ్రామిక ప్రాంత కెమికల్స్, మూసీ వెంటవెలసిన కంపెనీల వేస్టేజి మూసీ లో కలుపుతున్నారు. అలాగే తీవ్ర జనసాంద్ర కలిగిన హైదరాబాద్ నగరం మురికి నీరు, మానవవ్యర్థాలు, డిటర్జెంట్ నీళ్ళు, చెత్తాచెదారంతో మూసీతన ఉనికిని కోల్పోయి డంపింగ్ యార్డుగా మరిపోయింది. రెండేండ్ల క్రితం దాదాపు 350 మిలియన్ల లీటర్ల కాలుష్యం మూసీలో కలిసేది.ఇప్పుడది క్రమంగా పెరిగి 1625 మిలియన్ల లీటర్లకు చేరుకుంది.త నీటిలో 0.3 మి.గ్రా.లుఉండవలసిన బయోకెమికల్‌ఆక్సిడెంట్లు 172 ఎం.జి.ల నుండి185 ఎం.జి.ల వరకు చేరాయి. ఈ పరివాహక ప్రాంతంలో 70కి.మీ.దాకా నీరు కలుషితం అయింది. 40.లీటర్ల లోతుల్లో కాలుష్య కారకాలుఉన్నాయి.స్విట్జర్లాండ్కు చెందిన సంస్థ"ఫార్మా స్యూటికల్ పొల్యూషన్ ఇన్ ది వరల్డ్- రివర్స్" పేరుతో అధ్యయనం చేసి 1405 దేశాలలోని 258 నదులలో నీటి పరీక్షలు.నిర్వహించింది. మనదేశంలోని యమున, మూసీనదుల నీళ్ళను పరిశీలించి ప్రపంచంలోనిడేంజరస్ నదుల్లో మూసీ 22వ స్థానంలో ఉన్నదని"ది ప్రొసిడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమి ఆఫ్ సైన్సెస్ అనే జర్నల్లో వివరాలు ప్రచురించింది.

మూసీ పైనే జీవన ప్రయాణం...

గత్యంతరం లేకమూసీపైనే ఆధారపడిన బతుకులుఒకవైపు తమ ఆరోగ్యం దెబ్బతింటున్నా గత్యంతరం లేక దశాబ్దాలుగా యాదాద్రి భువనగిరిజిల్లా ప్రజలు మూసీపై ఆనకట్టలు నిర్మించిపిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి,బునాదిగాని,భీమలింగం, ఆసిఫ్ నగర్ కాల్వల ద్వారా పంటలు పండించుకొని బతుకెళ్ళదీస్తున్నారు. ప్రధానంగా పోచంపల్లి, బీబీనగర్, భువనగిరి, చౌటుప్పల్,లిగొండ, రామన్నపేట, ఆత్మకూరు, మోత్కూరు.మడలాల్లో వందకుపైగా గ్రామాల్లో వరి, కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. పాడిపరిశ్రమ, మత్స్యసంపద కూడా ఇక్కడ జీవనాధారంగా ఉన్నది. అనేక అధ్యయనాలు తెలిపిన అంశాలను బట్టి పండించిన పంటలతోపాటు పాలు, మత్స్య సంపదలో కూడాపాలు హానికరమైన విషపదార్థాలు ఉన్నాయని తెలిపారు. క్రమేపి ఈ ప్రాంతంలో పండిన పంటలు, చేపలు,వాడటానికి ప్రజ ఆందోళన చెందుతున్నారు. మూసీయేతర ప్రజలు ఈపంటలను నిరాకరిస్తున్నారు. ఈ స్థితి రోజురోజుకుపెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఈ పరిణామాలతో ప్రజల ఆరోగ్యమే కాదు,ఆదాయమూ దిగజారుతున్నది. క్రమేపీ ఈ ప్రాంతంలో పండిన పంటలు, చేపలు, వాడటానికి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మూసీయేతర ప్రజలు ఈ పంటలను నిరాకరిస్తున్నారు. ఈ స్థితి రోజురోజుకుపెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఈ పరిణామాలతో ప్రజల ఆరోగ్యమే కాదు,ఆదాయమూ దిగజారుతున్నది.

ముఖ్యమంత్రి గారూ.. మూసీ చుట్టూ మీ పాదయాత్ర.. ఎప్పుడు.?

మూసీ వెంట మసిబారిన బతుకుల పరిస్థితి ని తెలుసుకునేందుకు మూసీ నదిని.మూసీ ప్రక్షాళన చేయడం కోసం నల్లగొండ జిల్లా వాడపల్లి నుంచి మూసి పరివాహ క ప్రాంతాన్ని మొత్తాన్ని స్వయంగా తాను పాదయాత్ర చేసి భరోసా కల్పిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగం గ్రామంలో జరిగిన మూసీ పాదయాత్ర సందర్భంగా స్వయంగా ప్రకటించారు. ప్రకటన చేసి కూడా నాలుగు మాసాలు పూర్తి అయింది. నేటి వరకు పాదయాత్ర లేదు మూసీ ప్రక్షాళన ఊసే లేకుండా పోయిందని మూసీ ఆయకట్టు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2025 రబీ ధాన్యం సేకరణకు యంత్రాంగం సన్నద్ధం కావాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



2024 –25 రబీ ధాన్యం మార్కెట్‌కు రానున్న నేపథ్యంలో రబీ ధాన్యం సేకరణకు పౌరసరఫరాలు, వ్యవసాయ అనుబంధ శాఖలు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణ, మద్దతు ధర పై దాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు ఉద్దేశించి శనివారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ రబీలో వరి పంటకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు రూ.500 బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీలో జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 5 వేల హెక్టార్లు సాగయ్యిందని, 12 లక్షల 14449 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. మార్కెట్ కు 11 లక్షల 26021 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందని, ఇందులో మిల్లర్లు 5,68,152 మెట్రిక్ టన్నులు ,సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా 5,57,869 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో 2 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో 2,10,000 మెట్రిక్ టన్నులు దొడ్డు ధాన్యం, 74,3 టన్నులు సన్న ధాన్యాన్ని కొన్నట్లు తెలిపారు. గత రబీలో జిల్లాలో 3 లక్షల 7018 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రబీ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను జిల్లావ్యాప్తంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో 304 కేంద్రాలు దొడ్డు ధాన్యం కొనుగోలుకు, 71 కేంద్రాలు సన్నధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేస్తామని, మార్కెట్ కు వచ్చే ధాన్యం ఆధారంగా కొనుగోలు కేంద్రాలను పెంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. రబీ ధాన్యం కొనుగోలుకు కోటి 39 లక్షల 46,725 గన్ని బ్యాగులు అవసరం అవుతాయని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులు ,కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంప్రదించేందుకుగాను గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెల్ లో ఏర్పాటుచేసిన 9963407064 నంబర్ కు వారి సమస్యలను తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిసిఓ పత్య నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, ఆర్డీవో, లీగల్ మెట్రాలజీ అధికారులు తదితరులు వారి శాఖల ద్వారా నిర్వర్తించే విధులపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రబీ ధాన్యం మద్దతు ధర, ధాన్యం సేకరణ పై రూపొందించిన పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు . ఈ సమావేశానికి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక వ్యూహాలతోనే సమాజ పురోభివృద్ధి

- గుల్బర్గా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం
- ముగిసిన జాతీయ సదస్సు

నవతెలంగాణ-మిర్యాలగూడ



అర్థశాస్త్రం కేవలం శాస్త్రం మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంతో సంబంధం కలిగి ఉందని, మనం కేవలం విద్యతోనే కాకుండా ఆర్థిక వ్యూహాలతో, ఆర్థిక దృష్టితో సమాజాన్ని మరింత ముందుకు నడిపించాలని గుల్బర్గా విశ్వవిద్యాల ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం పేర్కొన్నారు. స్థానిక కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా చివరి రోజు మంగళవారం ప్రిన్సిపాల్ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సెమినార్ ద్వారా మనం ఆర్థిక దృష్టితో కొత్త దారులను, సూత్రాలను, ఆలోచనలను సమర్థవంతంగా ఆవిష్కరించగలిగామని, ప్రారంభంలో మనం ఆర్థిక సూత్రాలపై వివిధ అంశాలను, సవాళ్లను, ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై లోతైన చర్చలు జరిపామని అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ అన్నాసాగర్, రాపోలు భాస్కర్, డాక్టర్ నరేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -నకిరేకల్

మాజీ రాజ్యసభ సభ్యులు తుళ్ల దేవేందర్ గౌడ్ 72వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కౌండిన్య కళ్యాణ మండపంలో నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసే స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు ఛనగాని రవి గౌడ్, కొండ యాదగిరి గౌడ్, కొండ శ్రీను గౌడ్, చౌగోనీ వెంకన్న గౌడ్ , మాధగోని వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ కోరారు. బడ్జెట్ సమావేశాలలో భాగంగా మంగళవారం అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తారు.మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ దాదాపు 80శాతం శాతం పూర్తయింది .. మిగిలిన పనులు కూడా వేగవంతంగా పూర్తయ్యేందుకు సహకరించాలని కోరారు. దామరచర్ల మండల పరిసరాలలో గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలన్నారు. మిర్యాలగూడ ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్స్ ఉన్న పారిశ్రామిక నియోజకవర్గం కావున పట్టణానికి మరియు పరిశ్రమలకు వేరు వేరుగా కరెంట్ సప్లై చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. నియోజకవర్గ పరిసరాలలో అత్యధికంగా గిరిజన తండాలు ఉన్నాయి.. వారందరికీ ప్రత్యేక ఇండ్లను మంజూరు చేసి వారికి అండగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలో పొలాలకు నీరు అందక రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు కావున ఏప్రిల్ 15 వరకు నీటిని విడుదల చేయాలన్నారు. దామరచర్ల, అడవీదేవులపల్లి మండలాల పరిసరాలలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న రైతులకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చారు కానీ ఇప్పటివరకు మళ్లీ వారిని ఎవరు పట్టించుకోలేదు. అక్కడే వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న రైతులకు భూమాత ప్రాజెక్ట్ ద్వారా పట్టాలు అందజేయాలన్నారు. దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిసరాల్లో నదులు ఉన్నప్పటికీ అక్కడి ప్రజలు త్రాగు నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈ వేసవి కాలంలో తాగు నీటి సమస్య మరింత అధికం అయ్యేలా ఉందన్నారు. తాగు నీటిని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణంలోని రోడ్లు నిర్మాణాన్ని ప్రత్యేకంగా ఎస్ డి ఎఫ్ ఫండ్స్ మంజూరు చేయాలన్నారు. వాడపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ప్రసిద్ధి దేవాలయాలు ఉన్నాయని, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు ఆ దేవాలయాలను సందర్శించుకునేదుకు వస్తుంటారని, ఆ దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన 4 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్స్ త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. ఆర్ అండ్ బి లింక్ రోడ్స్ ఏర్పాటు చేయడంతో పాటు, మంజూరు అయిన నాలుగు నూతన ఫ్లైఓవర్స్ నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించాలని కోరారు. వాడపల్లి , గణేష్ పాడ్ ల మధ్య బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్ల లు , భూములు, కోల్పోయిన గ్రామస్థులకు, రైతులకు ఆర్ అండ్ ఆర్ బాధితులకు త్వరగా ఉద్యోగాల పత్రాలు అందజేయాలని కోరారు.

రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ- చిట్యాల



పంటలు ఎండి పోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా డిమాండ్ చేశారు. మండలంలోని ఆరెగూడెంలో మంగళవారం ఆ పార్టీ, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి చేలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరిగి, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి రైతుల పెట్టుబడి పెరిగిందన్నారు. పొలాలు ఎండిపోతుండడంతో పంటను కాపాడుకునేందుకు రైతులు అప్పులు చేసి బోరుబావులు తవ్విస్తున్నారన్నారు. పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు, ప్రజా సంఘాల నాయకులు దేశబోయిన లింగస్వామి, సాపిడి ఆంజనేయులు, మురాల అంజయ్య, శ్రీను, నర్సింహా, అంజయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



- పల్లె వెలుగు బస్సుకు నోచని కల్వకుంట్ల గ్రామం
- మహిళలకు అందని మహాలక్ష్మి ఉచిత సేవలు
- చదువుకోవాలంటే విద్యార్థులు 4 కిలోమీటర్లు నడవాల్సిందే..



ఆ ఊరి ప్రజలకు... ఆటోలే దిక్కు..

నవతెలంగాణ -మునుగోడు

మునుగోడు మండలంలోని ఆయా గ్రామాలకు నాణ్యమైన రోడ్లు ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆ గ్రామాల ప్రజలకు ఆటోలే దిక్కయ్యాయి. సొంత వాహనం ఉన్నవారు బైకులు ,కార్లలో ప్రయాణిస్తుంటే.. సామాన్యులకు ఆటోలే ఆధారమయ్యాయి . పల్లె వెలుగు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆ గ్రామంలోని ప్రజలకు ఆపద వచ్చినా , అనర్థం జరిగిన ప్రైవేట్ వాహనాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి దాపురించింది.రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి లాభనష్టాలతో సంబంధం లేకుండా బస్సులు నడుపుతామని, రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేసేందుకు గొప్ప లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం ఆ గ్రామ ప్రజలకు అందని ద్రాక్షల మారింది అని వాపోతున్నారు .

మునుగోడు మండలంలోని కల్వకుంట్ల కు పక్క రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ పల్లె వెలుగు బస్సు చూడని పల్లె కల్వకుంట్ల గా చరిత్రలో నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఆ గ్రామంలోని విద్యార్థులు చదువుకునేందుకు ప్రాథమిక పాఠశాల వరకే ఉండడంతో ఐదు నుండి పై తరగతి చదవాలంటే ఆ గ్రామం నుండి నాలుగు కిలోమీటర్లకు పైన నడక నడవాల్సిందే . ఆ గ్రామంలోని ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు రవాణా సౌకర్యం లేకపోవడంతో వేలకు వేలు ఫీజులు చెల్లించి హాస్టల్లో చేర్పించాల్సిన పరిస్థితి దాపరించింది . రెక్కాడితే కానీ డొక్క నిండని పేద ప్రజలు పిల్లల ఫీజులు చెల్లించలేక మధ్యంతరంగా విద్యకు దూరమవుతున్నామని వాపోతున్నారు . తమ గ్రామానికి బస్సులు నడపాలని గ్రామంలోని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు ఉన్నతాధికారులకు ఎన్నోసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కోసం పట్టించుకునే నాధుడే లేడని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు , పాలకులు మారుతున్నారు తప్ప తమ పల్లె కు మాత్రం పల్లె వెలుగు బస్సు రావడం లేదు అని ప్రజాసంఘాల నాయకులు , గ్రామ ప్రజలు , విద్యార్థులు పడుతున్నారు .ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిలు స్పందించి పక్క రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

బస్సు రవాణా నిలిచిపోయిన గ్రామాలు ఇవి..

నల్గొండ నుండి దోమలపల్లి మీదుగా కల్వలపల్లి , పులిపల్పుల , జమస్తాన్ పెల్లి మీదిగా మునుగోడు వరకు వెళ్లే బస్సు రవాణా నిలిచిపోయింది నల్గొండ నుండి గూడపూర్ మీదిగా కొరటికల్ వరకు వెళ్లే బస్సు రవాణా నిలిచిపోయింది. మునుగోడు నుండి కచలాపురం, పలివెల , ఇప్పర్తి , తాళ్ల ఎల్లంల మీదిగా చిట్యాల వరకు వెళ్లే రవాణా నిలిచిపోయింది.నల్గొండ నుండి మునుగోడు మీదుగా కొంపెల్లి గ్రామ చివర నుండి వేల్మ కన్నె గ్రామం మీదిగా చల్మెడ మీది నుండి చౌటుప్పల్ కి వెళ్లే బస్సు నిలిచిపోయింది. నల్గొండ నుండి మునుగోడు నుండి చోల్లేడు , కొండాపురం మీదుగా గట్టుపల్ , లచ్చమ్మ గూడెం మీదుగా శివన్న గూడానికి వెళ్లే బస్సు రవాణా నిలిచిపోయింది.

మా ఊరి మహిళలకు ఆ భాగ్యం లేదు..
వంటెపాక పరమేశ్వరి కల్వలపల్లి గ్రామం..




మాది మునుగోడు మండలంలోని కల్వలపల్లి గ్రామం మా ఊరికి గతంలో ఉదయం , సాయంత్రం బస్సులు వచ్చేది కానీ కరోనా సమయంలో బస్సు రవాణా నిలిచిపోయింది . మహిళలకు బస్సులు ఉచితంగా ప్రయాణమని ప్రభుత్వం చెబుతుంది. చాలా గ్రామాల మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు . కానీ మా ఊరికి ఆ భాగ్యం లేదు . ఏదైనా అవసరాలకు నల్లగొండ , మునుగోడుకు వెళ్లాలంటే నాన్న ఇబ్బందులు పడుతున్నాం. నిలిచిపోయిన బస్సు రవాణా సౌకర్యం ను పునర్ ప్రారంభించాలి.

పల్లె వెలుగు బస్సు చూడని పల్లె గా కల్వకుంట్ల గ్రామం చరిత్రలో నిలిచిపోయే పరిస్థితి..
పగిళ్ల మధు కల్వకుంట్ల సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి..



పక్క రోడ్డు ఉన్నప్పటికీ పల్లె వెలుగు బస్సు చూడని పల్లె గా కల్వకుంట్ల గ్రామం చరిత్రలో నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు వందలసార్లు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకునే నాధుడే లేడు.మా ఊరు నుండి ఎక్కడికి పోవాలన్న ఏమైనా ఆపద వచ్చిన , అనర్థం జరిగిన ఆటోలు తప్ప మరో మార్గం లేదు.

కాలినడకన ప్రయాణం చేయలేక విద్యకు దూరమవుతున్నారు..
కట్ట లింగస్వామి, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ..




కల్వకుంట గ్రామం లో ఐదవ తరగతి వరకే పాఠశాల ఉండడంతో ఐదు నుండి పై తరగతులు చదివే విద్యార్థులు రోజు నాలుగు కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం చేయాలంటే ఇబ్బందిపడి విద్యకు దూరమవుతున్నారని , గత 15 సంవత్సరాల నుండి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేసిన వినతి పత్రాలు ఇచ్చిన నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని రోడ్డు మార్గం ఉన్న ప్రతి గ్రామానికి బస్సును నడిపించాలి లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం .

అర్హులైన యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ -నిడమనూరు



18 ఏండ్లు నిండి అర్హులైన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఓటరు లిస్ట్ లో ఉండి ఇతర ప్రాంతాలకు వివహం చేసుకొని వెళ్లిన ఓటర్ల పేర్లను మృతి చెందిన వారివి డబుల్ పేర్లు ఉన్నవాటిని జాబితా నుండి తొలగించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఓటు నమోదు గురుంచి ప్రజలకు అవగాహనా కల్పించేలా సహజరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జంగాల కృష్ణయ్య కాంగ్రెస్, బీర్ఎస్, సీపీఐ(ఎం) నాయకులు అంకతి సత్యం, ముంగి శివమారయ్య ,కొండేటి శ్రీను, కందుకూరి కోటేష్ ,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ మంగళవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఏజీపీ



నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జ్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులలో నూతన ఏజీపీ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) గా నియమితులైన ఎండి షఫీ ఉల్లా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ తేజస్ నంద్‌లాల్ పవార్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ కోర్టులో సివిల్ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వానికి కక్ష దారులకు మధ్యవర్తిగా ఉంటూ భూసమస్యలు పరిష్కారంలో చొరవ చూపాలని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సూర్యాపేట బార్ అసోసియేషన్ కార్యదర్శి డప్పుకు మల్లయ్య, సీనియర్ న్యాయవాది సీనేపల్లి సోమేశ్వర్, జూనియర్ న్యాయవాది పల్లా పరమేష్‌లు ఉన్నారు.

ఈదయ్య మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు రాయని గూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు పతాని ఇదయ్య(80) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. వారి భౌతికాయానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. వారివెంట సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, శాఖా కార్యదర్శులు నల్ల మేకల అంజయ్య, కామల్ల లింగయ్య, నారాయణ వీరారెడ్డి, మహిళా సంఘం జిల్లా కోశాధికారి మేకనబోయిన సైదమ్మ నివాళులర్పించారు.

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

- జిల్లావ్యాప్తంగా 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- పరీక్షలు రాయనున్న 11,964 మంది విద్యార్థులు
- జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్



నవతెలంగాణ-తుంగతుర్తి

ఈ నెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అన్ని సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 67 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో 11,912 మంది రెగ్యులర్ విద్యార్థులు, 52 మంది సప్లమెంటరీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సదుపాయం, వైద్య సిబ్బందిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఒకరోజు ముందుగానే పరీక్షా కేంద్రాన్ని చూసుకొని రావాలని సూచించారు. పరీక్షా కేంద్రం నుండి 100 మీటర్ల వరకు పోలీస్ బందోబస్తుతో పాటు 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, అదేవిధంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భిన్నంగా పదో తరగతి పరీక్షలను ఏడు రోజులు నిర్వహించడం జరుగుతుందని, భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం రెండు వేరువేరు దినాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆ రెండు రోజులలో పరీక్షలు ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే ఇంటర్నెట్ కేంద్రాల నుండి డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్లతో పరీక్షలకు అనుమతించబడుతుందని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేయడం సమాధాన పత్రాలు సీలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇన్విజిలేటర్లు, విద్యార్థులు పాటించాల్సిన నియమాలు..



పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఫోటో ఐడి కార్డ్ ధరించాలని మొబైల్ ఫోన్లు వాడరాదని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్ తో పరీక్షకు హాజరు కావాలని,ప్రశ్నాపత్రంపై తప్పనిసరిగా హాల్ టికెట్ నెంబర్ రాయాలని,జవాబు పత్రంపై ఎక్కడ కూడా హాల్ టికెట్ నెంబర్ రాయకూడదని సూచించారు. విద్యార్థులు స్మార్ట్ వాచ్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోనికి తీసుకురాకూడదని పరీక్షా సమయం పూర్తయ్యే వరకు విద్యార్థులు సిబ్బంది పరీక్షా కేంద్రాన్ని విడిచి వెళ్ళకూడదని సూచించారు.

67 పరీక్షా కేంద్రాలలో 67 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 702 మంది ఇన్విజిలేటర్లు, 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని డీఈఓ అశోక్ తెలిపారు. జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నెంబర్లుగా జిల్లా విద్యాశాఖ అధికారి 7995087629, కంట్రోల్ రూమ్ 8247809660 నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు. మండల స్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మండల విద్యాధికారి దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.

సువెన్ సేవలు అభినందనీయం



- ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, టైబెల్టు, షూలు సువేన్ ఫార్మసుటికల్ వారు అందించడం అభినందనీయమని సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా మంగళవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి మెమోరియల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 65 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, షూ, టైబెల్ట్‌లు సువెన్ ఫార్మసిటికల్ వారి సహకారంతో అక్షర పౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్లు వెంకట నరసింహారెడ్డి మెమోరియల్ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సంతోషదాయకం అన్నారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరగాని యాకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సువెన్ ఫార్మసిటికల్ బాధ్యులు రమేష్, పిఎస్ఎన్ఆర్ మూర్తి, బగ్గ వెంకటరమణ, దుస్స సైదులు, విద్యా కమిటీ చైర్మన్ ఎల్గూరి వినోద, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, గ్రామస్తులు మేకన బోయిన శేఖర్, వెలగబోయిన మధు యాదవ్, గుర్రం వెంకటరెడ్డి, మందడి రామ్ రెడ్డి, మేకన బోయిన సైదమ్మ, కామల్ల లింగయ్య, నల్ల మేకల అంజయ్య, నారాయణ వీరారెడ్డి పాల్గొన్నారు.



విజయ మేరీ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలోని విజయ మేరీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యఅభ్యసిస్తున్న విద్యార్థులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీనా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడం కోసం అనునిత్యం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాబాది వెంకటరెడ్డి, మొగుళ్ళ వెంకటనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ అధికారిణిగా మమత

నవతెలంగాణ-తుంగతుర్తి



మగవాళ్లతో ఎందులోనూ తాము తక్కువ కాదు అని అమ్మాయిలు నిరూపిస్తున్నారు. తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన రేసు మమత తన ఆత్మవిశ్వాసం, కుటుంబ ప్రోత్సాహంతో స్వతహాగా పోటీ పరీక్షలకు సిద్ధమై హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించింది. మండలంలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన రేసు నరసయ్య వసంతల కుమార్తె రేసు మమత హాస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికైంది. మమతకు అదే గ్రామానికి చెందిన మధుతో వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి బాగోగులు చూస్తూ పోటీ పరీక్షలకు ప్రిపేరై ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



సూర్యాపేట మండల పరిధిలోని 11వ రాయనగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ధన పాణి సురేందర్ రెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి శ్రీ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ఆదేశానుసారం సురేందర్ రెడ్డి దశదినకర్మలకు రూ.10వేలు, క్వింటా బియ్యంను 11వ వార్డు ఇంచార్జ్ ఏలుగూరి వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల రామ్ రెడ్డి, ఏలుగురి వీరయ్య గౌడ్, ఎలగబోయిన మధు యాదవ్, జంగిల్ సైదులు యాదవ్, నల్లమేకల సైదులు,ఎడ్ల వెంకన్న యాదవ్, ఏడ్ల ఉపేందర్ యాదవ్ ఉన్నారు.



ఎండిన పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-పెనపహాడ్

మండల కేంద్రంలోని గూడెపుకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఎండిపోయిన వరి పంట పొలాలను మంగళవారం ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్లలో బీఆర్ఎస్ రైతులకు శ్రీరామ్ సాగర్ కాలవ ద్వారా నీళ్ల అందించి బాగా పంటలు పండించుకొని మార్కెట్లో కూడా రైతుకు లాభదాయకమైన ధరను అందించిదన్నారు. చివరి ఆయకట్టువరకు నీళ్ల అందించి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని తమ హయాంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీరామ్ సాగర్ నీళ్ల ఇవ్వక వేసిన వరి పంటలు చేతి కందిన పొట్ట దశలో నీళ్ల లేక బోర్లలో భూగర్భ జలాలు ఎండిపోయి బోర్లు పోయక మా రైతులు ఒక్కో ఎకరానికి దాదాపు రూ.30 వేలు పెట్టుబడి పెట్టి కనీసం ఆ పెట్టుబడులు రాక పంటలు ఎండిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. చెట్ల ముకుందాపురం న్యూ బంజారా హిల్స్ తండా పెద్ద గ్యార కుంట తండా చిన్నగార కుంట తండా చిన్న సీతారాం తండా మాచారం గాజుల మల్కాపురం ఈ గ్రామాలు మెట్ట ప్రాంతం కావటం చేత రైతులకు ప్రభుత్వం నీలి అందించలేకపోతున్నది జగదీష్ రెడ్డి పంట పొలాలని క్షేత్రస్థాయిలో ఎండిపోయిన పంటలను పరిశీలించిన పిదప రైతుల యొక్క బాధను అసెంబ్లీలో నీళ్ల ఇవ్వలేని ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ప్రజల పక్షాన గళం విప్పినారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండిపోయిన పొలాలకు కనీసం చివరి దశలోనైనా రైతులకు శ్రీరామ్ సాగర్ నీళ్ల విడిచి రైతులను కాపాడాలని ప్రభుత్వాన్ని ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని జగదీశ్ రెడ్డి అన్నారు. ఎండిపోయిన పొలాలకు నష్టపరిహారం కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, మండల ప్రధానకార్యదర్శి వెన్న సీతారాంరెడ్డి, జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనారావు, మాజీ సర్పంచులు బిట్టు నాగేశ్వరావు, మిరియాల వెంకటేశ్వర్లు, నెమ్మాది కృష్ణ, బి రవీందర్ పాల్గొన్నారు.

కేంద్ర నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఐసీడీఎస్ 50 ఏండ్లుగా అనేక సమస్యలతో పోరాడుతూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పనిచేస్తున్నారని సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు కొనసాగిన అంగన్వాడీల మహాధర్నా సహబంతి భోజనం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఉన్న మినీ టీచర్స్‌ని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు పోరుబాట పట్టారు. నెల నెల వారికి వేతనాలు కల్పించాలని పిఎం శ్రీ పథకాన్ని రద్దు చేసి ఆ నిధులను అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించి మొబైల్ కేంద్రాలు రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని అన్నారు. రూ.18 వేల కనీస వేతనం హామీని అమలు పరిచి రిటైర్మెంట్ అయిన టీచర్ కు రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు అమలు జరుపుతామని సీతక్క హామీ ఇవ్వడం జరిగింది తెలిపారు. కానీ వారికి ఆ డబ్బులు ఇటు సరిపోవని ప్రతి ఒక్కరికి ఐదు లక్షలు ఇవ్వాలని అన్నారు. గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని టీచర్లకు ఆయలకు గ్రాడ్యూటీ చెల్లించాలన్నారు. ఐసిడిఎస్ కు ప్రత్యేక బడ్జెట్ నిర్వహించి బలోపేతం చేయాలన్నారు. ఇవన్నీ చేయకుండా మౌలిక వసతులు కల్పించకుండా అద్దె భవనాలు కాకుండా సొంత భావనాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ అండ్ హెల్పర్స్ పోస్టులు భర్తీ చేసి బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాధాకృష్ణ, భాస్కరమ్మ బుజ్జమ్మ ,లింగమ్మ, తులసి, శారద, మంజు, హేమలత నాగమణి దేవకమ్మ తిరుమలమ్మ స్వరూప, నీల, శాంత, జ్యోతి, విజయలక్ష్మి, ఆత్మకూరు సైదమ్మ గంగ, ఉమారాణి, ప్రశాంతి, బేబీ, అన్నపూర్ణమ్మ మాధవి, ఉమాదేవి, కోదాడ శాంతాబాయి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన ఆర్ అండ్ బి రోడ్డు నుండి రైతు వేదిక వరకు సిసి రోడ్డు పనులను మాజీ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల నిధులతో రోడ్డు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతు వేదికకు వచ్చే రైతులకు అధికారులకు సరైన సౌకర్యాలు కల్పించేందుకు రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృపాకర్ రెడ్డి, కసగాని లింగయ్య, సోమిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, గుణ గంటి వెంకన్న తదితరులు ఉన్నారు.

గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్‌గా ఎండి షఫీ ఉల్లా

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది ఎండి షఫీ ఉల్లా సూర్యాపేట కోర్టుల పరిధిలో సీనియర్, జూనియర్ కోర్టుల కు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన్ని నియమిస్తూ సోమవారం శాసనసభ న్యాయ వ్యవహారాల ప్రభుత్వ కార్యదర్శి ఆర్ తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకంతో షఫీ ఉల్లా మూడేళ్లపాటు సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు, సూర్యాపేట, ఇతర సమాన స్థాయి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా వ్యవహరిస్తారు. ఈ పదవీ కాలం ఆయన్ను బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు గడువు కలిగి ఉంటుంది. ప్రభుత్వ న్యాయవాదిగా ప్రజలకు న్యాయం అందించేందుకు, ముఖ్యంగా పేదలకు, బలహీన వర్గాలకు సహాయపడే అవకాశం ఉన్నది. కేసుల ప్రాముఖ్యతను బట్టి, భవిష్యత్తులో మరిన్ని న్యాయపరమైన బాధ్యతలు లేదా అదనపు సదుపాయాలు కలిగే అవకాశం ఉంటుంది. ఇది పూర్తిగా ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే న్యాయవాదులతో పోల్చితే ప్రభుత్వ గుర్తింపు కలిగిన, స్థిరత ఉన్న, భద్రత కలిగిన పదవి. ఈ సందర్భంగా సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నూకల సుదర్శన్ రెడ్డి, డప్పుకు మల్లయ్యల ఆధ్వర్యంలో షఫీ ఉల్లాను బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఇతర న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.

బిల్లులు ఇప్పించండి సారూ

నవతెలంగాణ-మోతె

అంగన్వాడీ భవనాల బిల్లులు ఇప్పించండి సారూ అంటూ 2019-2023 మధ్యకాలంలో సర్పంచ్‌గా ఉన్న కోటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014-19 సంవత్సరాలలో రెండు భవనాలు మంజూరయ్యాయని, ఇతడు రూలింగ్‌లో ఉన్న సమయంలో అంగన్వాడి భవనాల పిల్లర్లు లేపి స్లాపు పోశాడు. బిల్లు అడిగితే ఇప్పుడున్న ఏఈ అప్పటి సాఫ్ట్వేర్ పోయిందని బిల్లులు కష్టమని చెప్తున్నాడని లబోదిబోమని ఆందోళన వ్యక్తం చేశాడు. భవనాలు రికార్డు కాలేదని సెక్షన్ లేదని ఎంబి కూడా చేయలేదని అంటున్నాడని, ఇది ఎక్కడి అన్యాయమని నిరసన తెలుపుతున్నాడు. రెండు రూపాయలకు వడ్డీకి తెచ్చిన 10 లక్షల రూపాయలు ఖర్చు పెట్టానని ఎలా తీర్చాలని ఆయన ఆవేదన వెలిబుచ్చాడు. ఉన్నత అధికారులైనా వాస్తవాన్ని పరిశీలించి బిల్లులిప్పించాలని కోరాడు.

హామీలను అమలు చేయాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మునగాల

ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కిచ్చిన హామీలన్నింటిని అమలుచేయాలి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ముందు దర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని ఆ రోపించారు. గ్రామాల్లో ప్రజలు వివి ధ సమస్య లతో సతమతమౌతు న్నారని చెప్పారు.రైతులు సాగు చేసిన వరి పంటలు ఎండిపోయి నా ప్రభుత్వం పట్టించుకో పోవ టం శోచనీయమన్నారు.ఎండిపోయిన వరి పంటలకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం అందించా లని డిమాండ్ చేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.పాలకులు మారిన పాలించే పద్ధతి మారలేదని ఆరోపించారు. అనంతరం తాహసీల్దార్ వలిగొండ ఆంజనేయులుకు వినతి పత్రం అందించారు. పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అధ్యక్షన జరిగిన ధర్నా కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చ లకూర స్వరాజ్యం, షేక్ సైదా, విజ యలక్ష్మిచందా చంద్రయ్య దేవరం వెంకటరెడ్డి, ఉపేందర్, ఎస్ సైదులు, సతీష్, లింగయ్య, సుంకర పిచ్చయ్య, నరసయ్య గడ్డం వినోద్, ఆరే శేఖర్ రెడ్డి, సుందరయ్య పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని కొక్కిరేణి గ్రామం లో నెలకొన్న సమస్యలను పరిష్క రించాలని కోరుతూ సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి కి వినతి పత్రం అందించారు. గ్రామంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమం నిర్వహించి సమస్య లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ గ్రా మ శాఖ కార్యదర్శి నందిగామ సై దులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సైదు లు,రేఖ లింగయ్య, మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్ రావులపెంట వెంక న్నబ్రహ్మం,సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, డివైఎఫ్ఐ నాయకులు మామిడి గురుమూ ర్తి,ఇంటూరి హుస్సేన్, నందిగామ చినరాములు,రావులపెంట శేషగి రి,శ్రీను,పాల్గొన్నారు.



పెనపహాడ్: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం పెన్ పహాడ్ మండలంలో నిర్వహించారు. మంగళవారం పెన్ పహాడ్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దీక్షచేసి అనంతరం స్థానిక రెవిన్యూ అధికారికి విన్నతి పత్రం అందజేసి మాట్లాడారు. వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉన్న కారణంగా నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎండి పోయిన వరి పొలాలను నష్ట పరిహారం 30 వేలు ఎకరానికి ఇవ్వాలని నెమ్మాది డిమాండు చేశారు. నీటి ఎద్దడి నివారణకు వ్యవసాయ బావుల నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డులు ఉన్న ప్రతీ ఒక్కరికీ పనిని చూపించాలని, వేసవి దృష్టిలో ఉంచుకొని ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే కూలీల చేత పని చేయించాలని నెమ్మాది కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటి సభ్యులు ధని యాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, రణపంగి కృష్ణ అంజిబాబు పాల్గొన్నారు.

మద్దిరాల: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో




వైఫల్యం చెందిందని, ఎండిపోయిన పంట పొలాల రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈనెల 10 నుండి ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చి వేసిందని ప్రకటనలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారే తప్ప ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, మండల కార్యదర్శి పోలోజు సైదులు, మండల కమిటీ సభ్యులు కల్లేపల్లి భాస్కర్, మాజీ ఎంపిటిసి పాల్వాయి కవిత, దికొండ రంగయ్య, మద్దెల కోటయ్య, కొంపెల్లి నాగయ్య, పాతూరి మల్లారెడ్డి, బద్దం మల్లారెడ్డి, చిదిరాల నారాయణ, కన్న వీరన్న, తాటిపాముల ధనమ్మ, గంధసిరి ఎల్లయ్య, ఉబ్బని వీరయ్య శివరాత్రి ఎల్లయ్య, దూదిగామ మనసూరు, దీకొండ వెంకన్న, దీకొండ సోమయ్య, దూదిగామ సోమయ్య, మెరుగు దేవయ్య, రాసమల్ల ఆశాలు, పులుసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎస్): పంట ఎండిపోయి నష్టపోయిన



రైతులకు ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, మండల కార్యదర్శి అవిరే అప్పయ్యలు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజాపోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే దీక్ష నిర్వహించి మాట్లాడారు. వర్షాలు రాకపోవడంతో ప్రభుత్వం కాలువల ద్వారా నీళ్ల అందించకపోవడం మూలంగా కొన్ని వేల ఎకరాలు ఎండిపోయి రైతులకు కన్నీరే మిగిలిందన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక కార్యాలయంలోని ఆర్ఐ స్వప్నకి అందించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సానబోయిన ఉపేందర్, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, దండ శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ సైదులు, గోలి భాగ్యమ్మ, బొప్పని కనకమ్మ, ఎరుకల నాగరాజు, యాతాకుల మల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు.

కోదాడ టౌన్: కాంగ్రెస్ నాయకుల ఎన్నికల హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కోదాడ పట్టణంలో సర్వే అనంతరం వచ్చిన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కి అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా కోదాడ పట్టణంలో స్థానిక సమస్యలపై సర్వే చేయడం జరిగిందని, పట్టణంలో డ్రెయినేజీ, మంచినీరు తదితర సమస్యలు తమ దృష్టికొచ్చాయని వారన్నారు. సంక్షేమ పథకాల కోసం వేలాదిమంది దరఖాస్తులు పెట్టుకున్నా నేటికీ లబ్ధిదారుల ఎంపిక జరగలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పథకాల అమలుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బసవయ్య, కోదాడ మండల కార్యదర్శి



బ్రహ్మయ్య, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, రాముడు, రామారావు, సతీష్, వెంకన్న పాల్గొన్నారు.

తుంగతుర్తి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు అన్నారు. సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా వివిధ గ్రామాలలో సర్వే నిర్వహించి మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. తుంగతుర్తి ప్రాంతంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా వారబంది ప్రకారం నీళ్ల అందిస్తామని చెప్పడం ద్వారా అనేకమంది రైతులు వరి వేసుకోవడం జరిగిందని,నీరు సరిగా రాకపోవడం ద్వారా పంటలు పూర్తిగా ఎండిపోయినందున సర్వే జరిపించి ఎండిపోయిన



రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, దేవరాజు, ముత్తయ్య, బోనాల వెంకన్న, ఉప్పుల సోమయ్య, యాదగిరి, గడ్డం ఎల్లయ్య, నారాయణ, నాగయ్య, సులేమాన్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి స్థానిక సమస్యలపై తహసీల్దార్ కవితకి వినతిపత్రం అందజేశారు. ఈ



సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ మండలంలో అంతర్గత రోడ్లను వెంటనే శాంక్షన్ చేయాలని పల్లె వెలుగు బస్సులను అన్ని గ్రామాల్లో నడిచే విధంగా ఒక విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య యానాల సోమయ్య అంబటి బిక్షం బోయిళ్ళ అర్జున్ ఎమగాని వెంకటేశ్వర్లు బొల్లెపల్లి శ్రీనివాస్ మండవ సైదులు రాయిరాల శ్రీనివాస్ మీసాల మట్టయ్య వీర రాఘవయ్య డివైఎఫ్ఐ నాయకులు కిరణ్ మట్టయ్య పులి గురవయ్య నంద్యాల పిచ్చిరెడ్డి వీరస్వామి వెంకన్న సంద్ర బాలయ్య పూలే గురవయ్య శీను ఉషయానాల బిక్షమయ్య కాజా మియా పాల్గొన్నారు.

ఔషధ నిల్వల తనిఖీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లేపల్లి పీహెచ్‌సీని డ్రగ్స్ టాస్క్‌ఫోర్స్ కమిటీ,టీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం,నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్,యాదాద్రి జిల్లా డీఎంహెచ్ఓ డా. మనోహర్ ఔషధనిల్వలను, ఆన్‌లైన్ ఈ ఔషధ సేవలను మంగళవారం తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య వైద్యకేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్‌మురళి, ఫార్మసీ సూపర్ వైజరు వీరారెడ్డి, శ్రీనివాస రావు, స్టేట్‌హెల్త్ ఆఫీసర్ మోగిరాలశ్రీనివాస్, రేణుకా,పుష్ప, సురేష్‌కుమార్, స్వాతి, కవిత, అన్వర్, జేవీఎస్ పాల్గొన్నారు.



పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని కోరారు.విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఉన్నతవిద్యను అభ్యసిం చాలన్నారు.మంచి మార్గంలో నడవాలని,అత్యున్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్, స్వరూపరాణి, సిద్దులు, రాజు, ముఖీద్, రవీశ్వర్, సుజాత,శోభ, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ, భవాని విద్యార్థులు పాల్గొన్నారు.



గుంతలు కాదు.. ప్రాణగండాలు

- రాళ్ళు తేలి అత్యంత ప్రమాదకరంగా రోడ్లు
- గుడ్డిదీపాల వెలుగులో వెళ్ళాలంటే గమ్యస్థానం ఆస్పత్రే
- పాలకులు ఇచ్చిన హామీలు ఒట్టి మాటలేనా?

నవతెలంగాణ-మోటకొండూరు

రహదారులు అభివృద్ధికి పట్టుగొమ్మలు అంటారు. అలాంటి రోడ్లు మండలంలో పూర్తిగా పాడై పోయి గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ఆయువు పట్టులాంటి రహదారులు అధ్వానంగా మారాయి.ఎక్కడ చూసినా అడుగేస్తే గుంతల కాలేసినట్లే అనేంతలా పరిస్థితి వుంది. అసలు అక్కడ రోడ్డు ఉందా? అనిపించే దారులు లెక్క లేనన్ని రోడ్ల నిర్మాణం మరమ్మతులపై పాలకులు ఇచ్చిన హామీలన్ని గాలిలో కలిశాయి. గతంలో రోడ్ల మరమ్మతులకు అడ్డంకిగా వర్షాలు కురుస్తున్నాయనే సాకుతో రోడ్ల మరమ్మతులు చేపట్టలేదు ప్రస్తుతం వేసవికాలం సమీపించి కాలి నడకన వెళ్ళే వారు మండు టెండలో రాళ్ళు తేలి ఉండడంతో బాటసారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇదంతా చూస్తే రోడ్ల కష్టాలు కొనసాగక తప్పవని ప్రజలు నైరాశ్యంలో మునిగిపోయారు ఆర్థికంగానే కాకుండా ఆరోగ్య పరంగానూ పల్లె జీవితాలు అస్తవ్యస్తంగా మారాయి. పల్లె సీమలంటే పచ్చని చెట్లు చల్లని గాలులు సందెవేళ గోధూళి! అక్కడకి వెళ్ళాలంటే నల్లని తాచుపాము లాంటి రోడ్లు! ఇవన్నీ ఒకప్పటి మాటలు' మరి ఇప్పుడు పల్లెకు వెళ్ళే రోడ్డు పై అడుగడుగునా గుంతలు వాటిపై వెళ్తే విరిగే నడుములు! పట్టపగలు వెళ్ళాలంటే చుక్కలు కనిపించే పరిస్థితులు అసలు రోడ్డుందా? అనే దుస్థితి: ఈ రోడ్డు పై రాత్రి పూట వెళ్తే ఇక ఆస్పత్రి పాలే ఎటు చూసినా అడుగుకో గుంత పడి రాళ్ళు తేలి అత్యంత ప్రమాదకరంగా మారిన ఆ దారుల్లో కొంత దూరం వెళ్తేనే ఒళ్లంతా హూనమవుతుంది. ఏ కాస్త ఆదమరిచినా గోతుల్లో పడి కాళ్ళు చేతులు విరుగుతున్నాయి. ఇక గర్భిణీ లు ఆసుపత్రులకు వెళ్ళాలంటే ఏ క్షణం ఏమవుతుందోనని భయపడాల్సిందే మండల వ్యాప్తంగా రోడ్లు నరకానికి నకలుగా మారాయి.

మండలంలో ఉన్న రోడ్ల దుస్తితి ఇలా...

మండల కేంద్రానికి మేడికుంటపల్లి 2 కిలో మీటర్ల దూరంలో ఉండగా రహదారి మాత్రం రాళ్ళ రప్పలతో కంకరతేలి ఉన్నది. మండలకేంద్రానికి పాల రైతుల నుండి మొదలు నిత్యావసర సరుకుల వరకూ అన్నీ మండలానికి రావాల్సిందే అదేవిధంగా రాయకుంటపల్లి 3 కిలోమీటర్ల దూరంలో ఆ గ్రామం ఉండగా మండలానికి రావాలంటే గుంతలను చూస్తేనే జంకుతారు.ఇదే దారి గుండా గుంతలమయంతో ప్రమాదాలు సంభవించి ప్రాణాలు విడిచిన ఘటనలు కాళ్ళు చేతులు విరిగిన ఘటనలు ఉన్నాయి. అదేవిధంగా కాటేపల్లి 5 కిలో మీటర్లు దూరంలో ఉన్న కాటేపల్లికి వెళ్ళాలంటే రోడ్లు గుంతలమయంతో వాహనాల రాక పోకల వల్ల ఇండ్లలోకి దుమ్ము ధూళి చేరి అనారోగ్యాల బారిన పడిన వారు ఉన్నారు. అదేవిధంగా గడ్డగొల్లబావి కి వెళ్ళాలంటే బీటి రోడ్డు కాదు కదా కనీసం మట్టి రోడ్డు కూడా సరిగ్గా లేకపోవడంతో మోటార్ సైకిళ్ల గుండా వెళ్ళలేని దుస్థితి పల్లెల్లోని రహదారుల్లో ప్రయాణం ప్రాణాల మీదకు వస్తోంది. కొన్నేళ్లుగా కనీస నిర్వహణ లేక మరమ్మత్తులకు నోచుకోక గుంతలమయమైన రోడ్లపై పూడ్చకపోవడంతో రోడ్లన్ని అత్యంత ప్రమాదకరంగా భయంకరంగా మారాయి. వర్షం పడితే ఇక పరిస్థితి అగమ్యగోచరమే ఈ రోడ్డు గుండా వెళ్ళాలంటే ఆటోలు ఇతర వాహనాలు అతి తక్కువ సమయంలోనే దెబ్బతింటుండడంతో వాళ్లకు వచ్చే ఆదాయంలో ఎక్కువ మొత్తం మరమ్మతులకేపోతోంది. పల్లెల నుండి వ్యవసాయఉత్పత్తుల్ని తరలించాలన్నా సాగుకు అవసరమైన ఎరువులు వంటివి తెచ్చుకోవాలన్నా ఈ అధ్వానపు రోడ్ల మూలంగా ఖర్చు తడిసి మోపెడవుతుంది. ఒక పల్లె కాదు ..ఒక ఊరు కాదు ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి వీటిపై సీపీఐ(ఎం) పోరుబాటలో క్షేత్రస్థాయిలో మండలవ్యాప్తంగా పరిశీలన చేపడుతోంది.



బీటీ రోడ్లను ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తొలగించాలి

సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో కొల్లూరి ఆంజనేయులు

మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న రాయికుంటపల్లి ,మేడికుంటపల్లిగడ్డ, గొల్లబావి గ్రామాలకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని మంగళవారం సీపీఐ(ఎం) మండల కమిటీ బృందం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు మాట్లాడుతూ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామాలకు వెళ్లేందుకు ప్రమాదకరంగా ఉన్న కంకర రోడ్డును బీటీ రోడ్డుగా ఏర్పాటు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని ప్రమాదాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.రాయికుంటపల్లి, మేడికుంటపల్లి గడ్డ ,గొల్లబావి, సికిందర్‌నగర్,కాటేపల్లి గ్రామాలకు నిత్యం బావుల దగ్గరకు రైతులు ఉదయం నాలుగు గంటల సమయంలో వెళ్తారని కంకరరోడ్డు ఉండడంతో బైకులపై అదుపు తప్పి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు.కాళ్ళు, చేతులు విరిగి అనేక మంది ప్రమాదాల బారిన పడ్డారని మండలకేంద్రానికి వెళ్లి చదువుకోవడానికి విద్యార్థిని విద్యార్థులకు కష్టతరమైతుందన్నారు.తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ అదేవిధంగా పోలీస్‌స్టేషన్,వ్యవసాయ కార్యాలయం తదితర పనుల అవసరాలరీత్యా ఆఫీసులకు నిత్యం వస్తూ పోతుంటారని కంకర రోడ్డు నుండి నడవలేకపోతున్నారని తక్షణమే బీటీరోడ్డును ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను కోరారు. ఎండలు విపరీతంగా మండుతున్నందున ఆయా గ్రామాల్లో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించి మౌలిక వసతులు కల్పించి ప్రజలకష్టాలు తీర్చాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వడ్డేబోయిన మహేందర్, సహాయ కార్యదర్శి చెరుకుఅనిల్,



మండల నాయకులు బందెలపోచయ్య, వంగపల్లి సాయిలు, బొట్ల మల్లయ్య, మహమ్మద్ అలీ, తాడేబోయిన సిద్దులు, కలమ్మ, బోనగిరి అంజయ్య, ఏదుల బాపిరెడ్డి, బొట్ల తిరుమల్, మొగిలిపాక నర్సింహ, జంగవెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ అభియాన్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ప్రమోద్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మక కార్యక్రమం జైబాపు, జై బీమ్, జైసంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి కో ఆర్డినేటర్‌గా పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను మంగళవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ నియమించారు. ఈ నియామకంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్‌గా భువనగిరికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను నియమించారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రలో మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ యూత్ విభజన విభాగం మండల అధ్యక్షులు జీస కృష్ణంరాజుగౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జీవిలికపల్లి వెంకటేశ్‌లను ముందస్తుగా అరెస్టు చేశారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ సభ్యులను, ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జింకల రామకృష్ణ, సాయి, ఫయాజ్, జమాల్, ప్రశాంత్,టింకు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.


ఆలేరులో...

రామన్నపేట: కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై దౌర్జన్యం చేయడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోచబోయిన మల్లేశం, మాజీ ఎంపిటిసిలు సాల్వేర్ అశోక్, గోరిగే నరసింహ విమర్శించారు. మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కొమ్మాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర శ్రీశైలం, మోటె నరేష్, గుజ్జల సంజీవరెడ్డి, యూత్ అధ్యక్షులు నల్ల సైదులు, అంబాల అశోక్, పందుగ వెంకన్న, నరసింహ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే నిధులతో బోరు బావి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

గ్రామ ప్రజల నీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ మాజీ సర్పంచ్ మండలంలోని చిమిర్యాల గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధులతో నూతనంగా బోరుబావిని తవ్వించారు.చిమిర్యాల నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి జైపాల్‌రెడ్డి,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆలేరు ఎస్టీవో కట్ట శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం జనని స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలోచనను ఆచరణలో పెట్టాలనే ఉద్దేశంలో భాగంగా ముందడుగు వేస్తున్న సంస్థ జనని స్వచ్ఛంద సేవా సంస్థ అని చెప్పారు.వీఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాలాం అయ్యప్ప మాట్లాడుతూ యువత, విద్యార్థుల పట్ల ఈ సంస్థ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షులు మైదం భాస్కర్, కన్వీనర్ కుంతావత్ కమలాకర్, సభ్యులు సైదులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఆస్తి పన్ను సకాలంలో విధిగా చెల్లించి సహకరించాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి తెలిపారు. మున్సిపల్ కేంద్రంలోని ఆస్తి పన్ను బకాయిలు పెండింగ్‌లో ఉన్న గఫార్ హబీబ్ పెట్రోల్ బంకు, ప్రసన్నాంజనేయ ఫిల్లింగ్ స్టేషన్ల ముందు మంగళవారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయి ఉన్న వారు తక్షణమే ఆస్తి పన్ను చెల్లించాలని, లేనిచో జప్తు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఆర్ఐ రఘుపతి, వార్డు ఆఫీసర్లు దీప, సునీత, ధనమ్మ, హనుమాన్ ప్రసాద్, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని టేకుల సోమవారంకు చెందిన పాక రామ్‌చందర్ గొర్ల దొడ్డిపై సోమవారం రాత్రి సమయంలో కుక్కలు దాడి చేసి 14 గొర్రెలను కొరికి చంపేశాయని,దీంతో రూ.1.50లక్షలు నష్టపోయాడని ప్రభుత్వం అతన్ని ఆదుకోవాలని జీఎం పీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వారు మాట్లా డుతూ ప్రభుత్వం ప్రమాద వశాత్తు మృతి చెందిన గొర్లకు, మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు.

ఎన్‌సీసీతో ఉజ్వల భవిష్యత్తు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్‌సీసీతో జోల భవిష్యత్తు ఏర్పడుతుందని,విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం డి.మంజుల, ఎన్‌సీసీ అధికారి డి.వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2025- 26గాను పదో ఎన్‌సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్‌క సంబంధించిన ఎంపికలను నిర్వహించారు.ఈ సందర్భంగా 74 మంది విద్యార్థులకు వారి వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి, 50 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ వరంగల్ అధికారులు అజిత్ కదమ్, బాబాసాహెబ్ గీతే, ఉపాధ్యాయ బృందం, కాడెట్లు అఖిల, వైష్ణవి, మనోజ్, భరత్, వినయ్,శ్రీరామ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడానికి ఎమ్మెల్యే చొరవ చూపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-బీబీనగర్

మండలలోని రాయరావుపేట గ్రామంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు సర్వే నెంబర్ 178లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చొరవ చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు.మంగళవారం పేదలు గుడిసెలు వేసిన స్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు.గత ప్రభుత్వం నాటిన బోర్డు దగ్గర నిరసన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేసిన పోరాటం ఫలితంగా తెలుగుదేశం ప్రభుత్వం ఇండ్ల పట్టాలిచ్చిందన్నారు.కానీ నేటికీ ఇండ్ల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు.2021 లో మరోసారి పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) ఆద్వర్యంలో చేసిన పోరాటం ఫలితంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇట్టి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి బోర్డు నాటించారు తప్ప ఇండ్ల నిర్మాణం చేపట్టలేదన్నారు. నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వడానికి కట్టుబడి ఉందని చెప్పుతున్నందున ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చొరవ చూపి ఇంటి స్థలం లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తమపార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, ఎరుకల ఎల్లయ్యగౌడ్, రేసు రామచంద్రారెడ్డి, లక్ష్మయ్యమెట్టు వినోద్‌కుమార్,ఎండి షరీఫ్, ఎండి బాబా, గాడి కృష్ణ, బండయాదగిరి, బండ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.





బడ్జెట్లో రజక వృత్తిదారులకు రూ.1000 కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రజక వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలని,రజకులకు ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు బాతరాజు దశరథ వడ్డెబోయిన వెంకటేష్ డిమాండ్. మంగళవారం చౌటుప్పల్ మండలం జైకేసారం, ఎస్.లింగోటం, చిన్నకొండూర్ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రజక సంక్షేమం కోసం రూ.25000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని,దాంట్లో కేవలం రూ.183 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. అందులో అత్యధికంగా విద్యుత్ బకాయిలు మాత్రమే చెల్లించారని విమర్శించారు.సంక్షేమ రంగాలకు, మోడ్రన్ ధోబీగాట్లు ఏర్పాట్లకు ,సంక్షేమ వ్యక్తిగత రుణాల కోసం వీటన్ని అవసరాల కోసం రూ.1000 కోట్లు అవసరాల కోసం బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రజక ఫెడరేషన్కు పాలకవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు అవనిగంటి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు పెదగంటి లింగస్వామి, పెడకంటి రమేష్ ,కల్మాకుల సాలయ్య ,పెడకంటి కుమారు, పెడకంటి మహేష్,పెడకంటి బీమారాజు, ఎలుకరాజు సుధాకర్, ఎలకరాజ యాదగిరి ,బాతరాజు వెంకటేష్,పి. మస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లలో చేసిందేమీలేదు... ఉనికి కోసమే ఆరాటం...

నవతెలంగాణ-గుండాల

బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆలేరు ఎమ్మెల్యేగా ఉన్న గొంగిడి సునీత మండల ప్రజలకు రైతులకు చేసిందేమీ లేదని, రాజకీయ ఉనికి కోసంమే పాదయాత్ర అంటూ ఆరాటం చేస్తోందని కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు.మంగళవారం అనంతారం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేవాదుల కాలువలను త్రవ్వించింది, నవాబుపేట రిజర్వాయర్ నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.ఈ రిజర్వాయర్ ద్వారా గుండాల మండలానికి 29 వేల ఎకరాలు,మోత్కూరు మండలానికి 180 ఎకరాలు,లింగాల గణపురం మండలానికి 5 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో నిర్మించిన ప్రాజెక్టు అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఏర్పడిన తర్వాత నవాబుపేట రిజర్వాయర్ నుంచి అక్రమంగా కొడకండ్ల,దేవర్పుల,పాలకుర్తి మండలాలకు నీరు తరలించుకపోవడం జరిగిందని,ఇప్పటి వరకు అసంపూర్తి పనులను పూర్తి చేయకుండా విస్మరించిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నవాబుపేట రిజర్వాయర్ కాలువల పెండింగ్ పనుల కోసం రూ.229 కోట్లు కేటాయించారన్నారు.త్వరలోనే కాలువలను పూర్తి చేసి గుండాల మండలంలోని ప్రతి చెరువు నింపి సాగునీరందిస్తామన్నారు. రాజకీయాల కోసం విమర్శలు చేయడం తగదన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి, మోత్కూర్ మార్కెట్ చైర్‌పర్సన్ నూనెముంతల విమల,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యాపకృష్టారెడ్డి నాయకులు తుమ్మ డెన్నిస్ రెడ్డి,కుమ్మరికుంట్ల రాజారత్నం,పొన్నగాని నారాయణ,స్వామి,రాములు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధికూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట

ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, రోజుకు 500 రూపాయల కూలి చెల్లించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి మండల ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా చైతన్య పాదయాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఒక వ్యక్తికి కనీసం 200రోజులు పని కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస వసతులైన టెంటు, మంచినీరు, ప్రథమ చికిత్స వైద్య సదుపాయాలు కల్పించడంలేదని విమర్శించారు. వడదెబ్బతో మరణించిన కూలీలకు ఎక్స్‌గ్రేషియా అందివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాయకులు ఎర్ర రవీందర్, శానగొండ వెంకటేశ్వర్లు, వేముల మల్లేష్, పబ్బు స్వామి, శానగొండ రాము, పల్లె సత్యం, కునూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఓటరుజాబితా సవరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఓటరు జాబితా సవరణ , బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం వంటి నిర్వహణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు మినీ మీటింగ్‌హాలులో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సూచనలను, అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 257 పోలింగ్‌స్టేషన్‌లు ఉన్నాయన్నారు.అందులో పురుషులు 1,09,820, మహిళలు 1,12,830 , ఇతరులు ఒక్కరు చొప్పున ఉన్నారని తెలిపారు.ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 309 పోలింగ్‌స్టేషన్‌లు ఉన్నాయని, అందులో పురుషులు 1,18,297 , స్త్రీలు 1,19,931 , ఇతరులు 20 చొప్పున ఉన్నారని తెలిపారు.మొత్తం కలిపి 4,60,899 ఓటర్లు ఉన్నారన్నారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి కొత్త ఓటర్లను పరిశీలించి నమోదు అయ్యేలా చూడాలన్నారు. చిరునామా మార్పు, తప్పుల సవరణ వంటి పనులు నిర్వహించడం జరుగుతుందని, ఒకే చిరునామా పై ఎక్కువ ఓట్లు వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.మరణించిన వారి ఓటర్ల వివరాలు తొలగింపు ఫారం 6,7,8 లలో వివరాలను క్షుణంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మిస్ యూనివర్స్ విక్టోరియా పోర్ట్ తేయిల్వింగ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్ట్రంలోనే ప్రముఖ ,ప్రఖ్యాతి గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారిని మంగళవారం మిస్ యూనివర్స్ విక్టోరియా క్జార్ థెయిల్విగ్ దర్శించుకున్నారు. ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి భాస్కర్‌రావు దర్శనం అనంతరం శ్రీ స్వామి వారి ఫోటో, ప్రసాదం అందజేశారు.అనంతరము మిస్ యూనివర్స్ విక్టోరియాక్జార్ థెయిల్వింగ్ ఆలయ విశిష్టత,ఆలయ సంప్రదాయ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆలయ సందర్శన అనిర్వచనీయమని పేర్కొన్నారు



చాముంఢేశ్వరి ఆలయంలో లక్ష్మీ గణపతి హోమం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో సోమవారం రాత్రి, రైల్వే గేట్ సమీపంలో శ్రీ చాముండేశ్వరి సంతోష్ మాత ఆలయంలో, ఆలయ అర్చకులు ములకల రఘుకుమార్ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో సంకటహర చతుర్థి శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో విజేతలు

నవతెలంగాణ-కోదాడ టౌన్

మూడు రోజులపాటు జరిగిన విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో షటిల్ విభాగంలో ప్రథమ స్థానంలో కామారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో నిజామాబాద్ జిల్లా, టెన్నికాయిట్ విభాగంలో ప్రథమ స్థానంలో సూర్యాపేట జిల్లా, ద్వితీయ స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా నిలిచింది. క్యారమ్స్ విభాగంలోలి కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలువగా ఖమ్మం జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. చెస్ విభాగంలోలి ప్రథమ స్థానంలో పెద్దపల్లి జిల్లా ద్వితీయ స్థానంలో కరీంనగర్ జిల్లా నిలిచింది. మహిళా వాకింగ్ పోటీల్లో ప్రథమ స్థానంలో జనగామ జిల్లా ద్వితీయ స్థానంలో సూర్యాపేట జిల్లా నిలిచింది. మ్యూజికల్ చైర్ విభాగంలో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో సూర్యాపేట జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది.



అసెంబ్లీలో బీసీ బిల్లు అమోదం పట్ల హర్షం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బీసీ బిల్లు అమోదం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ మాట్లాడారు. ఈ చట్టం బీసీల మొట్టమొదటి విజయ మన్నారు.బీసీ రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిన సీఎంకు, బిల్లుకు మద్దతు పలికిన రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షులు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జి.రంగారావు, ప్రశాంత్, వేణు, కోటేశ్, పవన్‌కుమార్, సంతోష్, సాయి, అరవింద్, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పట్టణాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

- మార్చి 24 ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా
- రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పట్టణాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని ప్రముఖ న్యాయవాది అనంతుల శంకరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం అంబేద్కర్ భవన్లో పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో పట్టణ కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య ,అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ప్రముఖ న్యాయవాది అనంతుల శంకరయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే పర్వతాలు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షులు సిహెచ్ సుధాకర్ రెడ్డి ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు బి నరసింహ , రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, యూటీఎఫ్ జిల్లా నాయకులు ఎడ్ల సైదులు, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటపాక యాదగిరి, కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు పాల్గొని మాట్లాడుతూ పట్టణాలలో భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయుట కు, పట్టణ ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తింప చేయుట కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలో విలీన గ్రామాలు, శివారు ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేదలందరికీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 100 రోజుల పని అమలు చేయాలని, భూమిలేని వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణంలో భూమిలేని పేదలందరికీ వర్తింపచేయాలని కోరారు. ఈనెల 23 వరకు సంతకాల సేకరణ చేసి మార్చి 24న ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీవో ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రం పంపించడం జరుగుతుందని, పట్టణ పేదలు అందరూ మార్చి 24 ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నాకు అధిక సంఖ్యలో తరలిరావాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి సర్దార్ అలీ సల్లోజు విష్ణుమూర్తి రామకృష్టారెడ్డి జానయ్య పట్టణ పేదల సంఘం నాయకులు మిరియాల శ్రీవాణి రాపోలు సరస్వతి గౌరీ దేవి మధుసూదన్ అంజయ్య గౌసియా పగిళ్ల జయమ్మ శిరీషాల గిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయడంతో యాదగిరిగుట్టకు పూర్వ వైభవం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయడంతో యాదగిరిగుట్టకు పూర్వ వైభవం చేకూరిందని ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు.యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు కోసం దేవాదాయ శాఖ పై శాసనసభలో సభను ఉద్దేశించి మంగళవారం విప్ బీర్ల ఐలయ్య మాట్లాడారు.యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా ఆలయానికి పూర్వ వైభవం వస్తుందని, ఆలయానికి దేశం నలుముల నుండి భక్తులు వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారని పేర్కొన్నారు.గతంలో ఉన్న ట్రస్టు బోర్డుని నిర్వీర్యం చేశారని, వైటీడీఏ అభివృద్ధి మీద స్థానికుల యొక్క భూములు తీసుకొని అభివృద్ధి చేయలేదని ఆరోపించారు.ఆలయం నిర్మాణం చేసినప్పటికి భక్తులకు ఎలాంటి సదుపాయాలు కల్పించలేదని చెప్పారు.యాదగిరిగుట్ట ఆలయ వార్షిక ఆదాయం 224కోట్ల రూపాయల వస్తుందని,యాదగిరిగుట్ట కొండపైన గతంలో 8,9 ఎకరాల్లో అనేక సత్రాలు ఉండేవని, ఇప్పుడు భక్తులు నిద్ర చేయడానికి స్థలం లేదని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భక్తులు నిద్ర చేయడం కోసం డార్మెంటరీ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.యాదగిరిగుట్ట లో టెంపుల్ సిటీ లో 1224 ఎకరాల భూమి ఉందని, అక్కడ ఎలాంటి అభివృద్ధి జరపలేదన్నారు.ఆ భూమి లో అభివృద్ధి కోసం ఎంతో మంది దాతలు ముందుకు వచ్చిన ట్రస్టు బోర్డు లేక వెనక్కి వెళుతున్నారని చెప్పారు.గత ప్రభుత్వం వల్ల యాదగిరిగుట్ట అభివృద్ధి పేరుమీద స్థానిక ప్రజలు భూములు,షాపులు కోల్పోయరని వారికి న్యాయం చేయాలన్నారు.రాష్ట్ర నలుమూలల నుండి 50 వేల మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో పార్కింగ్ సమస్య ఎక్కువగా ఉందని చెప్పారు .2000వేల నుండి 5000వేల కార్లు నిలిపేందుకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరామన్నారు.మంత్రి శ్రీధర్ బాబు చొరవతో 350 ఆటోలు కొండపైకి అనుమతించామన్నారు.ఈ బడ్జెట్‌లో గుట్ట అభివృద్ధి చేసేందుకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతున్నామన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనుల ప్రక్రియను వేగవంతం చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన నిర్మాణాల పనుల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు,ఎంపీఓలతో ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీరు, పన్ను వసూళ్లు, ఎల్ఆర్ఎస్‌లపై అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి మండలాలవారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎల్-1, ఎల్ -2, ఎల్ -3 జాబితాలోని కుటుంబ వివరాలను పరిశీలించాలన్నారు.అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారందరూ గడువు లోగా తమ ప్లాట్లు రేగులరెట్యజ్ చేసుకోవాలన్నారు.ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వేల్‌ను, హైర్ బోర్ వేల్‌ను ముందుగానే గుర్తించాలి. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటున్నందున తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు.టాక్స్ కలెక్షన్ కచ్చితంగా వసూలు చేయాలన్నారు. వసూల్ వసూల్ చేసిన టాక్స్ రికాన్సిలేషన్ చేసి బ్యాంకులో జమ చేయాలని సూచించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్లకు మార్కింగ్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎంపికైన గ్రామ పంచాయతి సెక్రెటరీలను ఆదేశించారు.లబ్దిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలోని సంబంధించిన ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి,రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, హౌసింగ్ డిప్యూటీ ఈఈలు టి.నాగేశ్వరరావు, ఎం. శ్రీరాములు పాల్గొన్నారు.

కడదాకా కమ్యూనిస్టుగా బతికిన నిక్కార్సైన నాయకుడు ఎల్లయ్య

నవతెలంగాణ-రామన్నపేట

కడదాకా నిక్కార్సైన కమ్యూనిస్టుగా బ్రతికిన ఆదర్శ నాయకుడు మునికుంట్ల ఎల్లయ్య అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. రామన్నపేట మండలకేంద్రానికి చెందిన సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు మునికుంట్ల ఎల్లయ్య 4వ వర్ధంతి సందర్భంగా పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన స్మారక స్థూపం వద్ద జోహార్లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎల్లయ్య సీపీఐ(ఎం) ఉద్యమ నిర్మాణంలో కీలక భూమిక పోషించారని, కందాల రంగారెడ్డి అనుచరుడిగా అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారన్నారు.గీత కార్మిక సంఘంలో గీత వృత్తి కోసం వృత్తిదారుల పరిరక్షణ కోసం ఎంతో కృషి చేశారన్నారు.చిన్నతనం నుండి కడవరకు విడవని నాయకుడు మనికుంట్ల ఎల్లయ్య అని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడడమే ఎల్లయ్యకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హనుమంతు, నాయకులు గాదె నరేందర్ పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, బాండ్లపల్లి సత్యం, ఆముదం ఆంజనేయులు, బెడిద లచ్చయ్య, పల్లె సత్యం, రాసాల రమేష్, బావండ్లపల్లి అనిత,మునికుంట్ల రాణి, తరిగొప్పుల వెంకటరెడ్డి వేముల మల్లేశం, పబ్బు స్వామి, అప్పం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికలు-ఓటరు చైతన్యంపై ప్రజాచైతన్యకళా యాత్ర

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

స్థానిక ఎన్నికలు - ఓటరు చైతన్యంపై జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య కళాయాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పోచంపల్లి మండల పరిధిలోని రామలింగంపల్లి గ్రామంలో ప్రజా చైతన్య కళాయాత్రను ఉద్దేశించి మాట్లాడారు.స్థానిక ఎన్నికలో ప్రజాసమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలన్నారు. గ్రామ అభివృద్ధిని సాధించాలి అవకాశవాదులను, స్వార్థపరులను ఓడిద్దామన్నారు. ప్రజానాట్యమండలి కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసం, కళా ప్రగతి కోసం అన్నారు. ప్రజల బాధలు గాథలను కళారూపాలతో ప్రదర్శిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు అధ్యక్షులు గంటెపాక శివకుమార్, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్ మధు భిక్షపతి చాముండేశ్వరి నరసమ్మ చింటూ సంపత్ ఉదయ్ నరేష్ రాములు పాల్గొన్నారు.



పోచంపల్లిని సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

(amity) యూనివర్సిటీ చతిస్గఢ్రాష్ట్రానికి చెందిన ఫ్యాషన్ టెక్నాలజీలో ఫస్టియర్, సెకండియర్ చదువుతున్న 15 మంది విద్యార్థులు ఎక్స్పోర్ విజిట్ లో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా.పోచంపల్లి చేనేత పరిశ్రమను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు చేనేత కార్మికుల గృహాలు కల పునర్వి హ్యాండ్లూమ్ యూనిట్‌ను పరిశీలించారు.చేనేత వస్త్ర కళ ను పరిశీలించారు.వీరితో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ దీప్షిక ఉన్నారు.



అర్హులకే రాజీవ్ యువవికాసం పథకాన్ని వర్తింపజేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేశ్

నవతెలంగాణ-చండూరు

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగ యువతకు మాత్రమే వర్తింపజేసే విధంగా చర్యలు చేపట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆ సంఘం మండల మహాసభ పసుపుల ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొద్ది సంవత్సరాల క్రితం నుంచి ఉద్యోగాలు లేక, ఉపాధి అవకాశాలు లేక యువత రోడ్డున పడిన విషయం అందరికీ తెలిసినదే, అలాంటి యువతను గుర్తించాలని కోరారు. ఈ పథకంలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు లోనవ్వకుండా ఎలాంటి స్వార్థాలు లేకుండా ఈ పథకం వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని. ఈ పథకం వల్ల కనీసం కొంతమంది యువతకైన మేలుగా ఉంటుందని కోరారు. ఈనెల 19 నుంచి 23 వరకు భగత్ సింగ్ స్మారక యువజన, విద్యార్థి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని. యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ:జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి మల్లేశం, వృత్తిదారుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కర్నాటి వెంకటేశం, వ్యకాస మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, మండల నాయకులు టేకుమట్ల కృష్ణ, మలిగ శివ, వావిళ్ళ నరసింహ, పరసగోని నితిన్, రావుల వెంకన్న, పసుపుల విష్ణు, బండ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి పని ప్రదేశాల్లో నీరు, నీడ సౌకర్యం వెంటనే కల్పించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు పని వద్ద కనీస సౌకర్యాలు కల్పించడం లేదని తీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని నీరు నీడ సౌకర్యం తక్షణమే జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఔరవాణి. నల్లగొండ మండలంలోని బుద్ధారం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయిన ఉపాధి కార్మికులకు 20లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు, జాతీయ ఉపాధిహామీ కార్మికులకు కూడా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఉపాధి హామీ పని ప్రదేశంలో నీడ కోసం టెంటు వేయాలని, తాగడానికి మంచినీరు ఏర్పాటు చేయాలని, ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు ఏర్పాటుచేయాలని కోరారు . వడదెబ్బకు గురి కాకుండా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు కూలీలకు రోజువారిగా అందించాలని, కార్మికులందరికీ నూతనంగా పనిముట్లు ఇవ్వాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయమే పని ప్రారంభించి 10 గంటలలోపు పని ముగించే, విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు పెద్దులు రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు ఉపాధి కూలీల సంఘం గ్రామ అధ్యక్షులు దోటి రేణుక ఉపాధ్యక్షులు జక్కలి పార్వతమ్మ కార్యదర్శి కల్లూరి నరసింహ సహాయ కార్యదర్శి , మాధగోని అలివేలు నాయకులు బొంతల ప్రేమలత. ఇక్కూరి ఎల్లమ్మ. సింగం సత్తయ్య. ముప్పిడి ఈదయ్య .బొంతల లింగమ్మ .సింగం సాలమ్మ .ఇక్కూరి నరసింహ. తదితరులు పాల్గొన్నారు

బడ్జెట్‌లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నకిరేకల్

ఈ నెల19న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం బడ్జెట్ సరిపడు నిధులు కేటాయించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నకిరేకల్ ఆ సంఘం భవనంలో నకిరేకల్, కేతేపల్లి, గౌరారం మండల స్థాయి సమావేశం సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వంటెపాక కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా దళిత నిరుద్యోగులకు 12 లక్షల రూపాయలతో అంబేద్కర్ అభయహస్తంఇస్తామని ప్రకటించిందని ,దానికి ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదన్నారు. ఆన్లైన్ లో కేవలం 3లక్షలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్ని రాష్ట్రప్రభుత్వం దరఖాస్తు చేయించడం అత్యంత దారుణమన్నారు. 12లక్షల సంగతేంటి అని ప్రశ్నించారు. ఏటా 750 కోట్ల రూపాయలు అంబేద్కర్ అభయస్థం స్కీముకు ఇస్తామన్న మాట నిలబెట్టుకో లేదన్నారు.రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు పెట్రేగిపోతున్నాయని కులాంతర వివాహితుల రక్షణ చట్టం కోరుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేయాలని కోరారు. ఏప్రిల్ నెలలో మహనీయుల మాసంగా ప్రకటించుకుని పూలే అంబేద్కర్ జన జాతర నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లాసహాయ కార్యదర్శి వంటెపాక కృష్ణ జిల్లా కమిటీ వంగూరి వెంకన్న మండల కమిటీ సభ్యులు వంటెపాక నాగార్జున సైదులు జమదాగ్ని, మర్రి ఎల్లయ్య, జోజి, యేసు,పెరిక మల్లయ్య బి ఎల్లయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



మినీ ఫిల్టర్ల బహూకరణ

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీనరసింహుని ఆలయానికి దన్యాయి ఎంటర్ప్రైజెస్ యజమాని మనోజ్ కుమార్ రెండు మినీ వాటర్ ఫిల్టర్లను సోమవారం ఆలయ ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, చెన్నూర్ విజయ్ కుమార్ లకు అందించారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఆలయానికి వచ్చే భక్తులకు చల్లటి తాగునీరు అందించేందుకు తమవంతు కృషి చేసినందుకు ధర్మకర్తలు ఈసందర్భంగా దాతను అభినందించారు.



లక్ష్మయ్యకు జోహార్లు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దూదిమెట్ల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పాల్గొని ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందనపల్లి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, తన జీవితాంతం ఎర్రజెండా వదలలేదని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ ,నల్గొండ మండల కార్యదర్శి నలపురాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న ,పోలే సత్యనారాయణ, ఉప్పుల గోపాలు ,మాజీ ఎంపీటీసీ రూపని వెంకటమ్మ లింగయ్య ,జంజిరాల శ్రీను, పండుగ లింగయ్య ,మారుపాక అంజయ్య, గ్రామ కార్యదర్శి గంగుల యాదయ్య, అన్ని సైదులు ,నల్ల లింగయ్య ,పగిడి పాల చంద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణపనుల పరిశీలన

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డ్ లో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కేటాయించిన ఎస్ డి ఎఫ్ నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, ఆ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ పరిశీలించారు.

ఆర్యవైశ్యులను మున్సిపల్ చైర్మెన్ చేసిన ఘనత ఆర్డీఆర్‌దే

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మొట్టమొదటి సారిగా ఆర్యవైశ్యులను మున్సిపల్ చైర్మన్ చేసిన ఘనత మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దేనని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి స్థానిక రవి మహల్ ఫంక్షన్ హాల్ జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సన్మాన సభలో ఆయన మాట్లాడారు. సూర్యాపేటలో మున్సిపల్ చైర్మన్‌గా మీలా సత్యనారాయణని రెండు సార్లు చేసిన ఘనత దామోదర్ రెడ్డికె దక్కిందని ఆయన గుర్తు చేశారు. గతంలో పబ్లిక్ క్లబ్ ను ఆదాయ మార్గంలో నడిపించామని, దుకాణాలు నిర్మాణం చేయడంతో పాటు ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసి పబ్లిక్ క్లబ్ ఆదాయం పెంచామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య పొలిటికల్ కమిటి చైర్మన్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు , సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కుష్టు వ్యాధిపై ముందస్తు సర్వే

పెన్‌పహాడ్ :కుష్టు వ్యాధి ప్రభలకుండా నేషనల్ ప్రోగ్రాంలో భాగంగా పెన్‌పహాడ్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ముందస్తు సర్వే నిర్వహించనున్నట్టు మండల వైద్య అధికారి డాక్టర్ స్రవంతి తెలిపారు. మార్చి చివరి వరకు ప్రజల దగ్గరకు వెళ్లి ఒక్కొక్కరినే పరిశీలన చేసి కుష్టు వ్యాధికి సంబంధించిన మచ్చలను గుర్తించి ప్రాథమిక దశలోనే అరికట్టడానికి ముందస్తుగా అవగాహన కల్పించివారికి అట్టి జబ్బు నయం అయ్యేటట్లు మందులు ఇవ్వనున్నట్టు తెలిపారుర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొని సర్వే చేస్తారని తెలిపారు.

గరిడేపల్లిలో ఘరానా మోసం !

- రూ.18 లక్షలు స్వాహా చేసిన సైబర్ నెరగాళ్లు

నవతెలంగాణ-గరిడేపల్లి

గరిడేపల్లి మండలంలో ఘరానా మోసం చోటుచేసుకుంది. ఒక వృద్ధుడి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు రూ.18 లక్షలు స్వాహా చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి సైబర్ నేరగాళ్లు బెంగళూరుకు చెందిన సీబీఐ పోలీసులమని చెప్పి సదరు వ్యక్తిని నమ్మించారు. మనుషులను కిడ్నాప్ చేసే ముఠాతో సంబంధం ఉందని అట్టి ముఠా నుంచి మీ అకౌంట్‌కి కమిషన్ రూపంలో రూ.30 లక్షలు వచ్చాయని చెప్పారు. మీ ఆధార్ కార్డు, ఎకౌంటు నెంబరు చూడగా ఈ విషయం బయల్పడిందని దీనిపై సీబీఐ కేసు నమోదు చేసిందని, ఈ కేసులోకి ఇతర దేశాలలో ఉన్న మీ కుమారుడు మీ ఇతర కుటుంబ సభ్యులపై కూడా కేసు నమోదు చేసే అవకాశం ఉందని సదర వ్యక్తిని ఫోన్‌లో బెదిరించారు. వారి మాటలు నమ్మిన సదరు వ్యక్తి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లకు చెందిన వివిధ ఎకౌంటులకు రూ.18 లక్షలను చెల్లించాడు. ఇదంతా జనవరి నెల రెండో వారం నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకు సైబర్ నెరగాళ్లు సదరు వ్యక్తిని ఫోన్లు బెదిరించి ప్రతిసారి కొంత మొత్తాన్ని వారి ఎకౌంట్లకు డబ్బులు కొట్టించుకున్నారు. 25 రోజుల వ్యవధిలో మొత్తం 18 లక్షలు సైబర్ నేరగాళ్లకు సదరు వ్యక్తి చెల్లించాడు. ఇంకా ఫోన్ చేసి సైబర్ నెరగాళ్లు బెదిరిస్తుండడంతో ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పినట్లు తెలిసింది. సదరు కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. పోలీసులు ఈ వ్యవహారంపై విచారించడంతో వారంతా సైబర్ నేరగాలని గుర్తించినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుగుతున్నట్లు సమాచారం.

రైతులకు మద్దతు ధర వచ్చేలా చూడాలి

నవ తెలంగాణ-కోదాడ టౌన్

ప్రస్తుత యాసంగి సీజన్లో వరి పంట కోతలకు వస్తున్న సందర్భంగా వరి పండించిన రైతులు నష్టపోకుండా మద్దతు ధర వచ్చేలా చూడాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధానమైనటువంటి పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా కోరారు. వరి పంట కోతలు సమీపిస్తున్నందున ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రైతులు, ధాన్యం కమిషన్ ఏజెంట్లు, రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకొని నష్టపోకుండా చూడాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో హెచ్ఎంటి,చింట్లు వంటి సన్నారకం ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర తో పాటు ప్రభుత్వం 500 రూపాయల బోనసును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, వక్కవంతుల నరసింహారావు, ఉదయగిరి, కొల్లు వెంకటేశ్వరరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పెన్షనర్లకు రాష్ట్రస్థాయి బహుమతులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సూర్యాపేట జిల్లా కోదాడలో మూడు రోజుల నుండి జరుగిన రాష్ట్రస్థాయి ప్రభుత్వ పెన్షనర్ల క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో హుజూర్నగర్‌కు చెందిన పలువురు క్రీడాకారులకు రాష్ట్రస్థాయి బహుమతులు లభించాయి. క్యారమ్స్‌లో రాష్ట్రస్థాయిలో హుజూర్నగర్‌కు చెందిన వర్ర వెంకట్ రెడ్డి, కోదాడకు చెందిన నరసింహారావు లకు ప్రథమ బహుమతి లభించింది. చెస్ పోటీలో పారుపల్లి చంద్రశేఖర్ కు మూడవ బహుమతి, లభించించగా ఏకపాత్రలో ధర్మారి వెంకటేశ్వర్లకు ప్రథమ బహుమతి కవితల్లో నందిగామ రత్నకుమార్ కు తృతీయ బహుమతి లభించింది. వీరంతా సూర్యాపేట జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్రస్థాయిలో హుజూర్నగర్ కు నాలుగు బహుమతులు లభించడం పట్ల హుజూర్నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చెన్నా సోమయ్య, ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డిలు హర్షం చేశారు. విజేతలకు నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన శ్రీపాదరెడ్డి, రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్యలు, బహుమతి ప్రధానం చేశారు.

పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వడం లేదు..

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి

నవ తెలంగాణ -క్లాక్ టవర్

2021 సంవత్సరం నుండి నేటి వరకు ఒక్క నూతన పెన్షన్ కూడా మంజూరు కాలేదని, రేషన్‌కార్డులివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలో ప్రజా పోరుబాట కార్యక్రమంలో సమగ్ర సర్వే నిర్వహించచారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు గాలికి వదిలేశారని సమస్యలకు దరఖాస్తులు ఇచ్చిన బుట్టదాకలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారని అన్నారు. మండల కేంద్రంలో కనీసం ఇండ్ల స్థలాలు ఇండ్లు లేని పేదలు అనేకమంది ఉన్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ నేటికీ ఒక్క కార్డు కూడా అందలేదని అన్నారు. ప్రజా సమస్యల కోసం ఈ నెల 24 25 26 మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు 28న కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గుర్రంపోడు మండల కార్యదర్శి కామేశ్వర్ మండల కమిటీ సభ్యులు లాలయ్య సర్వయ్య కృష్ణారెడ్డి ఎస్.కె జానీ పాషా రాములు నరసింహ చంద్రకళ మల్లమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ కాల్వను నిర్మించాలి

చిట్యాల: మురికి కాలువకు మట్టి కట్ట అడ్డుగా వేయడంతో ఊరకుంటలోకి వెళ్లాల్సిన మురుగు నీరంతా కాలువల్లో నిలిచిపోయి భరించరాని దుర్వాసన మధ్యన ప్రజలు ఉండలేకపోతున్నారని, డ్రెయినేజీ కాల్వను నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు .మంగళవారం నేరడ గ్రామంలో ప్రజా సమస్యల పై పోరుబాట కార్యక్రమంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గ్రామంలో 4 వాటర్ ట్యాంకులు నిర్మాణం చేసి ఉన్న ఒక్క ట్యాంక్ కూడా కృషానీటితో నింపకుండా బోర్ వాటర్ కృష్ణావాటర్ కలిపి ప్రజలకు తాగునీరుగా అందిస్తున్నారని ,ప్రత్యేక పైప్ లైన్ ద్వారా కృష్ణ వాటర్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కందగట్ల గణేష్ ,నాయకులు కల్లూరి లక్ష్మయ్య, పోలోజు ఈశ్వర చారి, ఐతరాజు అంజయ్య చిరబోయిన వెంకన్న ,ఐతరాజు సత్తయ్య, వడ్డేపల్లి స్వామి, చిరుబోయిన విజయ్, దూడల యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



క్లాక్ టవర్

గాంధీ నగర్ లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

మిర్యాలగూడ :మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ లో మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చాలా మందికి సొంత ఇండ్లు లేవని, పెన్షన్ రావటం లేదని, రేషన్ కార్డులు కావాలని సర్వే దృష్టికి తెచ్చారు. కాలనీలో వ్యర్థ పదార్థాలు, చెత్త చెదారం పేర్కొనిపోయి పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దీనివల్ల దోమ ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్య పాలౌ అవుతున్నారని సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఇరుకైన ఇండ్లలో కాలం వెళ్లదీస్తున్నారని వెంటనే పేదలకు సొంత ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి నాయకులు మనుల అరుణ, గోవర్ధనా, శాఖ కార్యదర్శి ఏసు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువకు వెంటనే మరమ్మతులు చేయండి

నకిరేకల్ : పట్టణంలోని పన్నాల గూడెం పదవ వార్డులో మైసమ్మ బావి ప్రాంతంలో ఉన్న వరద కాలువ కు వెంటనే మరమ్మతులు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని 10 ,11 వార్డులలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నాల గూడెంలో ఉన్న నారాయణ స్కూల్ వెనక భాగంలో వరద కాలువ, మురికి నీరు నిలవడం వల్ల పందులు, ఈగలు, దోమలు వృద్ధి చెంది ఇక్కడ ప్రజల రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వార్డు ప్రజలకు మిషన్ భగీరథ నీరు సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు చిన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిరా, ఒంటెపాక కృష్ణ, గురుజ స్వరూప, పన్నాల శశికళ తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : పేదలకు ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొప్పోలు గ్రామంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగాసర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కప్పోలు గ్రామంలో సౌల గూడెం రోడ్డు వెంబడి ఉన్నటువంటి ప్రభుత్వ భూమి సుమారు మూడు ఎకరాలు పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించి పట్టాలు ఇవ్వాలన్నారు. గ్రామంలో చానా కుటుంబాలు ఇల్లు లేక ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులతో ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, కర్ర బాలయ్య గాదె సత్తిరెడ్డి శ్రీపతి వెంకన్న అయ్యన్న జటంగి ఎంకన్న పాల్గొన్నారు.

తిమ్మారెడ్డి గూడెంలో రేషన్ డీలర్ ను నియమించాలి

చండూరు : మండలంలోని తిమ్మారెడ్డి గూడెంలో రేషన్ డీలర్‌ను నియమించాలని సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ కోరారు. మంగళవారం తిమ్మారెడ్డి గూడెంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింహుల గూడెం ప్రధాన బీటీ రోడ్డునుండి తిమ్మారెడ్డి గూడెం వరకు జరిగే రోడ్డుపనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నత్త నడకగా సాగుతున్నాయన్నారు.ఈ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ గ్రామం నుండి రేషన్ బియ్యం కోసం ప్రజలురెండు కిలోమీటర్ల దూరం నుండి తుమ్మలపల్లి గ్రామానికి వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈనెల 24, 25, 26 తేదీలలో తహసిల్దార్ కార్యాలయల వద్ద నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిట్టి మల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య, గ్రామ ప్రజలు ముత్తయ్య, యాదయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే జైలుశిక్ష తప్పదు

- ఎస్పీ కొత్తపెల్లి నరసింహ

నవతెలంగాణ-నూతనకల్



క్షణికావేశంలో నేరాలకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ కొత్తపెల్లి నరసింహ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో నిర్వహిస్తున్న బందోబస్తులో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సోమవారం జరిగిన హత్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరానికి పాల్పడ్డ వారిని త్వరగా పట్టుకుని రిమాండ్‌కు పంపించాలని, కేసును అన్ని కోణాల్లో నాణ్యమైన దర్యాప్తు చేయాలని సంభందిత పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని రకాల ఆధారాలను సేకరించాలని సూచించారు. కేసు దర్యాప్తులో నిపుణుల అభిప్రాయం తీసుకోవాలి అన్నారు. మిర్యాల గ్రామంలో శాంతిభద్రతల విఘాతం కలగకుండా 24 గంటలు నిఘా ఉంచాలి, పోలీస్ పికెట్స్, గ్రామంలో పెట్రోలింగ్ చేయాలని గ్రామంలో పూర్తిగా నిఘా ఉంచాలని అన్నారు. ఎవరైనా అల్లర్లు చేసే వకాశం ఉంటే ముందస్తుగా సమాచారం సేకరించి కట్టడి చేయాలని అన్నారు. చట్టాలు బలోపేతం చేయబడ్డాయని, కొత్త చట్టాలు వచ్చాయని దర్యాప్తులో నాణ్యత బాగా పెరిగిందని, నేరాలకు పాల్పడితే ఏనాటికైనా కఠిన జైలు శిక్షలు పడతాయని అన్నారు. గ్రామాల్లో నేరాలు పెరిగితే గ్రామం అభివృద్ధి చెందదు పిల్లలపై, యువత భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది అన్నారు. నరసింహులగూడెం సర్పంచ్ హత్యకేసులో నేరస్తులకు 6గురికి జీవితఖైదు పడినది, మిర్యాలగూడ ప్రణయ్ హత్యకేసులో నేరస్తులకు ఒకరి ఉరిశిక్ష, మరి కొంత మంది నేరస్తులకు జీవితఖైదు పడినది చట్టం ఎంత తీవ్రంగా ఉంటుందో ఈ తీర్పులు ఉదాహరణ అని, క్షణికావేశానికి పోయి నేరాలు చేసి జీవితాన్ని జైలుపాలై కుటుంబాలకు దూరం కావద్దని సూచించారు. వారి వెంట జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

భారీ బందోబస్తు మధ్య చక్రయ్య అంతిమయాత్ర



నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చక్రయ్య సోమవారం సాయంత్రం హత్యకు గురి అయ్యారు. మంగళవారం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో పోస్టుమార్టం అనంతరం మండల మండల కేంద్రం నుండి డీఎస్పి రవికుమార్ పర్యవేక్షణలో మిర్యాలకు చేర్చారు. మృతుని కుమార్తె తలకోరివి పెట్టడాన్ని చూసి బంధుమిత్రులు కంటతడి పెట్టారు. ఎస్పి కొత్తపెల్లి నరసింహ గౌడ్ పర్యవేక్షణలో నలుగురు డీఎస్పీలు, పది మంది సీఐలు, 30 మంది ఎస్సైలు, 400 మంది పోలీస్ సిబ్బందితో గ్రామంలో ఎలాంటి వాంఛనీయ చర్యలు జరగకుండా భారీ బందోబస్తు నడుమ అంతిమయాత్ర కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ అంతిమయాత్రలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తిగల గిరిధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, జిల్లా నాయకులు బత్తుల జనార్ధన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మూడ్ మోహన్ నాయక్, మండల నాయకులు తోణుకునూరు సైదులు గౌడ్, బంటు బద్రి, ఉప్పల పాపయ్య, ఎమ్మారెడ్డి రాజ బహుదూర్ రెడ్డి, తరిపెల్లి వీరన్న పాల్గొన్నారు.

నాగులకుంటను సుందరీకరణ చేయాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని నాగులకుంటను సుందరీకరణ చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి డిమాండ్‌చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపల్‌లోని 4,5,6,14,15,16వ వార్డుల్లో ఆ పార్టీ నాయకులు సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగులకుంట చుట్టూ ఉన్న కంపచెట్లు, చెత్తాచెదారం తొలగించి, కుంటలోకి మురుగునీరు రాకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. నాగులకుంటకు కాల్వ ద్వారా వర్షపు నీటిని మళ్లించి, కుంట చుట్టూ మొక్కలను నాటాలని డిమాండ్‌చేశారు. కుంట చుట్టూ సీసీ రోడ్డు నిర్మించి, వాకింగ్ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ లేక మురుగుకాల్వలతో ప్రజలు దోమలు, ఈగలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్‌లో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నాయకులు బండారు నర్సింహా, బత్తుల దాసు, భావండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, ఎమ్‌డి.రేష్మ బొడ్డు రాజు, తొర్పునూరి మల్లేశం, ఎమ్‌డి.జానీ పాల్గొన్నారు.

విద్యార్థులు, యువకులు గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి


నవ తెలంగాణ-క్లాక్ టవర్



నల్లగొండ .యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయం లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ , డీవై ఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన సే నో టూ డ్రగ్స్ పోస్టర్లనుఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి బారిన యువత పడకుండా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. మొదట కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ గురించి సమాచారం 100లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు. యువతను చైతన్యం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా బైక్ ర్యాలీ, రక్త దాన శిబిరాలు, శ్రమదానాలు, మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తు యువత చెడు మార్గం పట్టకుండా మంచి మార్గం వెళ్లే విందగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపధ్యక్షులు గుండాల నరేష్, నాయకులు పాలది కార్తీక్,మారపాక కిరణ్, స్పందన, సిరి ,ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలివ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలివ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించి తహసీల్దార్ హరిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లతో వెట్టి చాకిరి కార్యక్రమంలో ఆశా వర్కర్లు తాగారా చేయించుకుంటున్నారని వారికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు గతంలో సమ్మె చేసినప్పుడు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు తాహేరా, జ్యోతి, స్వర్ణ, రాజేశ్వరి, మల్లేశ్వరి, రమాదేవి, మాధవి, అనిత, సునీత, మంగతా, లోకేశ్వరి, రాణి, కెలా, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ :అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్ లకు కనీస వేతనం రూ.18 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.వ ంంగళవారం ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ బక్క శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన ఆయన మాట్లాడుతూ ఆశాలకు ప్రమాద బీమా,పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం,హెల్త్ కార్డు,ప్రసూతి సెలవులు పైన సర్క్యులర్ జారీ చేసి జాబ్ చార్ట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు జంపాల వసంత,ఏర్పుల పద్మ,పొనుగూటి సునీత,పల్లె కౌసల్య,ధనమ్మ,యాదమ్మ,సునీత,పద్మ,అరుణ, భాగ్యమ్మ, విజయ, మమత, ముత్యాలు, రోజా,సునీత పాల్గొన్నారు.

ఎండిన వరిపంటకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారమివ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి మండలంలోని రామకృష్ణాపురం, పెంచికల్‌పహాడ్ గ్రామాల్లో ఎండిపోయిన వరిపంట పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయలు రైతులకు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పోరుబాటలో భాగంగా భువనగిరి మండలం రామకృష్ణాపురం, పెంచికల్‌పహాడ్ గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను రైతులతో కలిసి సీపీఐ(ఎం) నాయకత్వాన పరిశీలించి మాట్లాడారు. రామకృష్ణాపురం గ్రామంలో 40 మందికి పైగా రైతులది 200 ఎకరాలకు పైగా వరి పంట నీరు లేక ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి నోటి కాడికి వచ్చే దశలో వరి ఎండిపోతుంటే రైతులు ఎండిపోయిన పోలాలను చూసి తల్లడిల్లుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 30 రోజులుగా రైతులు పంట పొలాలు ఎండిపోయి ఆవేదన పడుతుంటే స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు రైతుల గోస, వారి బాధ కన్పిస్తుందా..లేదా ? అని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇప్పటికైనా బెషజాలకు పోకుండా ఎండిన పంట పొలాలను పరిశీలన చేసి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా భువనగిరి పట్టణ పరిధిలోని గచ్చుబాయి చెరువు నుండి సాయిరెడ్డి కుంట, సంగరోని చెరువు నింపితే ఉన్న కాస్త పంట పొలాలను కాపాడుకోవచ్చన్నారు.ఆ చెరువులు నింపితే పశువులకు, మేకలకు, గేదెలకు, గొర్రెలకు తాగడానికి నీళ్లు కూడా అందించవచ్చన్నారు.రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29న భువనగిరి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాలో రైతులు, కూలీలు, అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, రైతులు పన్నాల రామ్మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి బాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దాన్‌రెడ్డి, కొంతం నరేష్‌రెడ్డి,వారాల సంతోషరెడ్డి, సిలువేరు మైసయ్య, చిన్నం సత్తయ్య, సిలువేరు పోశయ్య, గడ్డం కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండో రోజూ అంగన్‌వాడీల వంటావార్పు



- కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లిన అంగన్వాడీ ఉద్యోగులు
- కలెక్టర్ హామీతో ధర్నా విరమణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 19న రేపు రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు నిధులు పెంచాలని తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతరాజు జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ముందు రెండో రోజు వంటావార్పు వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.అంగన్వాడీ సమస్యలపై అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన 48 గంటల వంటావార్పు చేపట్టినట్టు, కలెక్టరేట్ ముందు భోజనాలు వండుకుని నిన్నరాత్రి కూడా ఇక్కడే నిద్రించామన్నారు.మంగళవారం ఉదయం , మధ్యాహ్నం వంటలు వండుకుని ఇక్కడే భోజనాలు చేశామన్నారు.కలెక్టరేట్ టెంట్ నుండి ర్యాలీగా బయల్దేరి కలెక్టరేట్ గేట్‌ను నెట్టుకుని లోపలికి చొచ్చుకెళ్లడంతో పోలీసులకు, అంగన్వాడీ ఉద్యోగులకు తోపులాట జరిగింది. కలెక్టరేట్ ఛాంబర్ ముందు పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవులు ఇవ్వాలని , అంగన్వాడీ వ్యవస్థను ఎత్తివేయవద్దని , మొబైల్ అంగన్వాడీ సెంటర్స్‌ని ఎత్తివేయాలని, బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని నినాదాలు చేశారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో అంగన్వాడీలకు నెలకు రూ.18 వేలిస్తామని, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నదన్నారు .గతంలో ఇచ్చిన హామీలను రేపు బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా రేవంత్‌రెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పు, సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటీ యాక్ట్ ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.నరేంద్రమోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని జూన్ నుండి అమలు చేయడం కోసం కుట్ర చేస్తుందని దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా తెచ్చిన పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలని, మొబైల్ సెంటర్ విధానం రద్దు చేసి ఐసీడీఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.మినీ నుండి మెయిన్ అయినా 4 వేల మంది అంగన్వాడీ టీచర్స్ పెండింగ్ లో ఉన్న 10 నెలల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ ఛాంబర్ ముందు ధర్నా నిర్వహించడంతో కలెక్టర్ హనుమంతరావు పిలుపు మేరకు ఆయనకు సమస్యలను వివరించారు.స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బురుగు స్వప్న, చిలువేరు రామకుమారి, సీఐటీయూ నాయకులు మాయ కృష్ణ, కొల్లూరు ఆంజనేయులు, యూనియన్ జిల్లా నాయకులు కళ్యాణి, గంగుల రమ, పద్మ, రుక్మిణి, ప్రమీల, వసంత, సయేదా, ఉమ, జ్యోతి, శ్యామల, సునీత, సుజాత, సైదమ్మ పాల్గొన్నారు.

వడ దెబ్బపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని పెద్దనెమీల" లో ఉపాధి హామీ కూలీలకు ఎండకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై మంగళవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చరణ్ నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు ,చిన్న పిల్లలు 60 సంవత్సరాల పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాదులతో బాధబడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం,మగతగా ఉండడం, ఫిట్స్ రావడం, పాక్షికంగా అపస్మారక స్థితి లోకి వెళ్ళడం జరుగుతుందనీ తెలిపారు..తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలినీ సూచించారు. . అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం,టోపి,గొడుగు,తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ లక్ష్మి . వెంకన్న కల్యాణి ఫీల్డ్ అసిస్టెంట్ ఆశాలు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

సకాలంలో అందని పాడి రైతుల బిల్లులు

అప్పులు తెచ్చి మరి పశువుల పోషణ చేయాల్సి వస్తున్న పరిస్థితి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



యాదాద్రి, భువనగిరి జిల్లాలో పాడి రైతులు వేల సంఖ్యలో ఉంటారు. ఆలేరు నియోజకవర్గంలో పాల ఉత్పత్తికి పెట్టింది పేరు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆలేరు నియోజకవర్గం లోని ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, మోట కొండూరు, ఆత్మకూరు, గుండాల, తుర్కపల్లి బొమ్మలరామారం మండలాలలోని గ్రామాలలో పాల ఉత్పత్తి పెట్టింది పేరు. పాడి రైతులకు మాత్రం సకాలంలో బిల్లులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాల సేకరణలో అన్ని జిల్లాల కంటే యాదాద్రి జిల్లాలో తక్కువ ఖర్చు వస్తుంది. పాలు సేకరించి డెయిరీకి తరలించే క్రమంలో జిల్లాలో లీటర్‌కు రెండు రూపాయలు ఖర్చు వస్తే, నల్లగొండ జిల్లా నుండి లీటర్ పది రూపాయల వరకు దాదాపు ఖర్చు వస్తుందని డెయిరీ డైరెక్టర్లు అధికారులు చెబుతుంటారు.. పాడి రైతులు తక్కువే,ఉత్పత్తి తక్కువే, అక్కడ సంస్థ భరిస్తున్న ఖర్చు ఎక్కువ, యాదాద్రి జిల్లాల రెండు రూపాయలు రవాణా ఖర్చు వస్తే ,నల్లగొండ ,సూర్యాపేట జిల్లాలకు ?10 ఖర్చు వస్తుంది. తక్కువ పాలు ఎక్కువ ఖర్చు, యాదాద్రి జిల్లాలో ఎక్కువ పాలు తక్కువ ఖర్చు, ఇంత జరుగుతున్నప్పటికీ నష్టం , కష్టం నష్టం యాదాద్రి జిల్లా పాడి రైతులు భరించాల్సి వస్తుందని పాడి రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో బిల్లులు అందకపోవడం పుండు మీద కారం చల్లినట్లు అవుతుందని వాపోతున్నారు.

ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల నార్మాక్స్ చైర్మెన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన అప్పటి చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, పాడి రైతులు ఎక్కువగా ఇబందులకు గురవకుండా జాగ్రత్తలు తీసుకుంటూ బిల్లు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకునేవాడని రైతులు చెబుతున్నారు. చేపట్టినప్పుడు సమస్య ఇంత తీవ్రతరం ఉండేది కాదని, బిల్లులు వచ్చేవని పాడి రైతులు చర్చించుకుంటున్నారు.

ఎండల తీవ్రత పెరగడంతో ప్రస్తుతం రైతుకు గడ్డి కొరతతో పాటు, దాణా ఖర్చు అధికంగా వస్తుంది. పచ్చి గడ్డి ఉన్న సమయంలో దానకర్చు తక్కువ వస్తుంది. ప్రస్తుతం వేసవి కావడంతో దానకర్చు పెరిగి మరింత పోషణ భారం పాడి రైతుకు ఏర్పడింది దీనికి సకాలంలో బిల్లు అందరికి పోవడంతో , పశువులను సాగేందుకు దానా కోసం గడ్డి కోసం, అప్పులు తెచ్చి మరి పెట్టాల్సి వస్తుంది. దీనికి తోడు సకాలంలో పాడి రైతుల బిల్లులు అందక అప్పుల పాలవుతున్నారు. ఒక లక్ష రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన పాడి గేదకు, ఆవుకు నెల రోజులకు 3000 నుండి దాదాపు 5వేల రూపాయల వరకు ఖర్చు వస్తుంది. రూపాయలు ఒక లక్ష ఖరీదుతో పశువుని కొనుగోలు చేసి , పోషణకు పాల ఉత్పత్తి కొరకు నెల నెలకు మరింత పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.

వెనుకబడిన ఆలేరు మండలం చూసుకుంటే పాడి రైతులు దాదాపు 1000 మంది ఉంటారు. యాదాద్రి జిల్లా చూస్తే 17 మండలాలలో దాదాపు 20వేల నుండి 30 వేల వరకు పాడి రైతులు ఉంటారు.ఒక్కో పాడి రైతు 15 రోజుల బిల్లుకు పదివేల రూపాయల నుండి, దాదాపు 50 వేల రూపాయల వరకు బిల్లు తీసుకుంటాడు. వేళలో ఉన్న పాడి రైతులకు నాలుగు బిల్లులు ఆపినట్లైతే 18 కోట్ల రూపాయల నుండి 20 కోట్ల రూపాయలలో పాడి బిల్లులు ఇవ్వక వాడుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వేల సంఖ్యలో పాడి రైతులు పాల ఉత్పత్తి పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పశువుల పోషణతో పాటు ఇతరత్రా ఇంటి ఖర్చులు అదనం భారం పడుతుంటాయి. విద్యార్థుల ఫీజులు ఖర్చులు ఉంటాయి. పాలు పోసేందుకు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేందుకు పెట్రోల్ కొనుగోలు చేసి వాహనాలపై వెళ్లాల్సి ఉంటుంది. టోల్ ఖర్చు రోజుకు 100 రూపాయల వరకు ఒక్కో రైతు భరిస్తున్నారు. సకాలంలో పాల బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు.ప్రస్తుత చైర్మెన్, గుడిపాటి మధుసూదన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక , పాడి రైతుల తిప్పలు మరింత తీవ్రతరమయ్యాయని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పాడి రైతుల పట్ల శ్రద్ధ లేదని, వ్యక్తిగతంగా తనను తాను చూసుకుంటారని, పాడి రైతులు ఇంత కష్టాలలో కూరుకుపోయిన , తను మాత్రం సంస్థ డబ్బులు అంత ఖర్చులకోసం ఉపయోగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ఇస్తున్న కారు, పెట్రోలు అలవెన్సులు తీసుకుంటున్నారని, పాడి రైతులను మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆరుగాలం కష్టం చేసే పాడి ఉత్పత్తి చేసే రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థను, రైతులను కాపాడుకోవాల్సిన, రక్షించుకోవాల్సిన బాధ్యత పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మెన్, డైరెక్టర్లు,అధికారులకు ఎంతైనా ఉంది.

24న చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి

- టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ

నవ తెలంగాణ -క్లాక్ టవర్



రవాణా రంగాన్ని రక్షించుకుందాం కార్మిక హక్కుల్ని కాపాడుకుందాం అనే నినాదంతో రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు సాధన ఇతర సమస్యల పరిష్కారం కోసం మార్చి 24న జరిగే చలో పార్లమెంటును జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో చలో పార్లమెంట్ కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగా కార్మికులైన ఆటో,కారు,డీసీఎం ,లారీ, ట్రాలీ టాటా ఏసీ,ట్రాక్టర్, అంబులెన్స్, స్కూల్ బస్సు, ట్రక్, ఆర్టీసీ అద్దె బస్సు సంబంధించిన డ్రైవర్లు క్లీనర్ల పని పరిస్థితులు దుర్భరంగా మారాయని విమర్శించారు. పగలనకా రాత్రనకా ఎండనకా చలనకా 24 గంటలు రోడ్లపైనే వాహనాలను నడిపే డ్రైవర్లు ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉందని కానీ ప్రభుత్వాలు మాత్రం వీరికి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందినయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వంపై సమర శంఖం పూరించడానికి ఈనెల 24న చలో ఢిల్లీ పార్లమెంటుకు వెళుతున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా మారకపోతే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పెంజర్ల సైదులు, జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ,అద్దంకి నరసింహ, ఫెడరేషన్ జిల్లా నాయకులు ఎస్ సతీష్, ఎస్ శంకర్, యు ఆంజనేయులు,బుద్ధ నరేష్, ఏ రాహుల్, పి. వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ బైపాస్ జాతీయ రహదారి 565 పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ బైపాస్ జాతీయ రహదారి 565 కు సంబంధించి అవార్డు పాస్ చేయడం, పనుల ప్రారంభం వంటివి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె తన ఛాంబర్ లో నేషనల్ హైవే 565 నల్గొండ బైపాస్ పై జాతీయ రహదారుల సంస్థ అధికారులు ,ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు. ఈ రోడ్డుకు సంబంధించి అవార్డు పాస్ చేసేందుకు గాను ముందుగా పత్రికలో నోటిఫికేషన్ విడుదల చేయటం, అలాగే మార్కెట్ ధర నిర్ధారణ, వివరాలన్నింటిని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయడం పూర్తి చేయాలని సూచించారు. బైపాస్ సందర్భంగా స్ట్రక్చర్లు, ఇతర నిర్మాణాలపై ఆమె సమీక్షించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జాతీయ రహదారుల సంస్థ విశ్రాంత భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్య నారాయణ ,జాతీయ రహదారుల సంస్థ ఎస్ ఈ ధర్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేంద్రప్రసాద్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, తదితరులు ఈ సమావేశానికి పాల్గొన్నారు.

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు..



- పంచాయతీ కార్యదర్శికి హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా జాబ్

నవతెలంగాణ-, పెద్దవూర

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించారు. ఒక వైపు పంచాయతీ కార్యదర్శిగా జాబ్ చేస్తూ అకుంఠిత దీక్షతో చదివి తల్లిదండ్రుల కలల్ని, వారి కష్టాన్ని వమ్ము చేయకుండా,వారి ఆశయాలను సాధించారు గాదె కార్తిక్ రెడ్డి.నల్గొండ పట్టణ కేంద్రానికి చెందిన కార్తీక్ రెడ్డికి హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. తండ్రి ప్రైవేట్ డ్రైవర్ పని చేస్తూ తన కుమారున్ని కార్యదర్శిగా జాబ్ సాధించేలా కృషి చేశారు.పదవ తరగతినుంచి డిగ్రీ వరకు నల్గొండ పట్టణ కేంద్రం లోనే చదువుకున్నారు.2019 లో పంచాయతీ కార్యదర్శిగా జాబ్ సాధించారు. అప్పటినుండి అకుంటిత దీక్షతో ప్రిపేర్ అవుతూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఈ నెల 17 న విడుదల అయిన ఫలితాలలో జాబ్ సాధించారు.అంతే గాక గ్రూప్ 2కూడా ప్రిపేర్ అయి పరీక్ష రాసాడు.ప్రస్తుతం నల్గొండ జిల్లా పెద్దవూర మండలం నాయినవాని కుంట గ్రామ కార్యదర్శిగా జాబ్ చేస్తూ హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా గా జాబ్ సొంతం చేసుకున్నారు. ఈసందర్బంగా మండలం కార్య దర్శులు, ఎంపిడిఓ సుధీర్ కుమార్, సిబ్బంది గాదె కార్తిక్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

జెడ్పీహెచ్ఎస్ ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులు, 9వ తరగతి విద్యార్థులు పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో, ఉపన్యాసాలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకొని గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించినటువంటి ఉపాధ్యాయుల సేవలను, తోటి విద్యార్థుల అనుబంధ జ్ఞాపకాలను ఒకరికొకరు గుర్తు చేసుకుంటూ ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి కన్నతల్లి లాంటి బడిలో కలిసి చదువుకొని ఇక మా బడి నుంచి మేము దూరమైపోతున్నాం అంటూ ఫేర్వెల్ డే వేడుకలు నిర్వహించుకున్నారు . అనంతరం పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడుకోలు చెప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి

నవతెలంగాణ - నిడమనూరు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పార్చుకోవాలని మండల మండల విద్యాధికారి లావూరి వెంకన్న నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల యాన్యువల్ డే కార్యక్రమం లో భాగంగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని జీవితం లో సాధించాల్సి వాటిని నెరవేర్చుకోవాలని తెలిపారు. విద్య తోపాటు తమలో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి వాటికి సరైన శిక్షణ తో మెలకువలు నేర్చుకోవాలని సూచించారు. అనంతరం సంస్కృతి కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఎస్. ఐ. గోపాల్ రావు మండల వైద్యాధికారి అరవింద్ లు హాజరు కాగా వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌతమ్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ దీప్తి ఉపాధ్యాయులు రుద్రాక్షి శేఖర్ కొండల్ సైదులు తదితరులు పాల్గొన్నారు

రైతు సంఘంజిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- చండూరు

నల్గొండ జిల్లా రైతు సంఘము మహాసభలను ఈనెల 23 న చింతపల్లి మండల కేంద్రంలో మహా సభను జయప్రదం చేయాలని రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు, బొడ్డు వెంకటేశ్వర్లు బండమీది వెంకన్న కోరారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని వారన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షలు రూపాయల అందరికీ రుణమాఫీ చేయాలని బ్యాంకు లోన్లు, రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివర్ల లింగస్వామి, జక్కుల పరమేశ, రాజశేఖర్, దోటి బిక్షం, బోయపల్లి అంజయ్య, చెరుకు లింగస్వామి, మందడి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకే కాదు ...మాకూ పరీక్షలే!

- తల్లిదండ్రులు- ఉపాధ్యాయులు
- జీపీఏ విధానం కొనసాగించాలి:

విద్యావేత్తలు

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండి పదోతరగతిలో గ్రేడింగ్ విధానాన్ని రద్దుచేసి మార్కులనే పరిగణనలోకి తీసుకుంటామని ప్రకటించడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలయ్యింది. మరో రెండు రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో నవతెలంగాణ పలువురు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చించినప్పుడు పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు మొదటి మెట్టుగా పరిగణించబడతాయి. ఇప్పటివరకు చదివినటువంటి చదువు ఒక ఎత్తు అయితే పదవ తరగతి పరీక్షలు మరొక ఎత్తు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి వరకు చదివిన చదువుకు ఎలాంటి మార్కుల మెమోలు అంతటి ప్రాముఖ్యతను కలిగి ఉండవు పదవ తరగతిలో విద్యార్థి సాధించిన మార్కులపై అతని యొక్క భవిష్యత్తు దిశా నిర్దేశం చేయబడుతుంది వాస్తవానికి పదవ తరగతి పరీక్షలు అంటే ఒక విద్యార్థికి నిజంగా పరీక్షే ఎందుకంటే అప్పటివరకు పాఠశాల వాతావరణంలోనే పరీక్షలు రాసిన విద్యార్థికి కొత్త వాతావరణంలో తనకు కేటాయించిన మూడు గంటల సమయంలోనే తన సంవత్సరము మొత్తంలో గ్రహించిన విషయాన్ని పేపర్ పై ప్రదర్శించాల్సి ఉంటుంది ఆ సమయంలో విద్యార్థి ఏమాత్రం మానసికంగా సంసిద్ధంగా లేకపోయినా, భయాందోళనకు గురైన తను నేర్చుకున్నది సరిగా ప్రదర్శించడం కష్టమే విద్యార్థి వ్యయప్రయాసల కోర్చి పరీక్ష రాయడం ఒక ఎత్తైతే , ఆ పేపర్ ను వాల్యుయేషన్ చేసే అధ్యాపకుల పాత్ర మరొక ఎత్తు ఈమధ్య ప్రాంతంలో పరీక్ష పేపర్లను తిరిగి రీవాల్యుయేషన్ కు పంపించినప్పుడు మార్కుల్లో మార్పులు చేర్పులు జరుగుతుండడము సహజంగానే





సందిగ్ధంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు
పిన్నపురాధికా రెడ్డి: పేరెంట్ ,ఏ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయురాలు

2024 -25 విద్యా సంవత్సరంలో చూస్తున్నాము తల్లిదండ్రుల విషయానికొస్తే విద్యార్థుల పరీక్షలు వారికి ఒక పరీక్షే ఎందుకంటే విద్యార్థి ఏ ఏ విషయాల్లో (సబ్జెక్ట్) ఎన్ని మార్కులు సాధించాడు, ఏ విషయంపై అతనికి ఎక్కువగా ఆసక్తి ఉంది ఇంటర్మీడియట్ లో ఏ గ్రూప్ తీసుకోవాలి అనే అంశాలు విద్యార్థుల కంటే ఎక్కువగా వారి తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నాయి . సాధారణంగా పరీక్షల ఫలితాల ప్రభావం ఒక ప్రైవేట్ స్కూల్ టీచర్ పై అతని సబ్జెక్టులో విద్యార్థులు సాధించిన మార్కులను బట్టి అతని జీతభత్యాలపై ఒక్కొక్కసారి పాఠశాలలో అతన్ని ,ఆమెను తీసివేయడమా , లేక కొనసాగించడమా అనేది పాఠశాల యాజమాన్య దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. . ఒక ప్రభుత్వ ఉపాధ్యాయున్నీ తీసుకున్నట్లయితే విద్యార్థి సాధించిన మార్కులపై(ఫలితాలపై) అతనికి పై అధికారుల నుండి షో కాస్ నోటీసులు మెమోలు జారీ కావడం మొదలగు వాటిపై ప్రభావం చూపే ఆస్కారం ఉంది. కావున పదవ తరగతి పరీక్షలు అంటేనే ఇటు విద్యార్థికి అటు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలలకు ఒక ఛాలెంజ్ గా మారాయి.

తల్లిదండ్రులపై మానసిక ఒత్తిడి పెరిగే అవకాశం
ఏ.వెంకట్ రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్ పల్లి గణిత అధ్యాపకులు

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫలితాలలో గ్రేడ్స్ కు బదులుగా మార్కులు చూపినట్లయితే విద్యార్థుల పైన తల్లిదండ్రుల పైన మానసిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నది, అంతేకాకుండా పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగే అవకాశముంది. ఎందుకంటే మా పాఠశాలకే ఎక్కువ మార్కులు రావాలి అనే ధోరణ పోటీ తత్వం కనిపిస్తుంది. దానికి భిన్నంగా గ్రేడ్స్ విధానం వల్ల విద్యార్థుల పైన తల్లిదండ్రుల పైన ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది.

నిర్వహించే పరీక్షలకు గ్రేడింగ్ విధానమా లేక పాత మార్కుల పద్ధతి అమలు చేస్తారా అని విద్యార్థులు ఉపాధ్యా యులు తల్లిదండ్రులు సందిగ్ధంలో ఉండిపోయారు. ప్రభుత్వం విద్యాసంవత్సరం ప్రారంభంలోనే తెలియజేస్తే బాగుండేది. విద్యార్థులు ఉపాధ్యాయులు చదువు పట్ల దృష్టి సారించడం కన్నా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎక్కువగా ఎదురు చూశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తెలియజేస్తే విద్యార్థులు ఉపాధ్యాయులు ఒక ప్రణాళిక ప్రకారం అవగాహనతో ఇంకొంత ముందుకు వెళ్లేవారు ప్రభుత్వం నిర్ణయం మధ్యలో తీసుకోవడం వల్ల విద్యార్థులు ఉపాధ్యాయులు సందిగ్ధంలో ఉండిపోవాల్సి వచ్చింది

మానసిక ఒత్తిడికి గురవుతున్నాం
జె.నిస్సికా రెడ్డి పదవ తరగతి విద్యార్థిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్ పల్లి



ప్రభుత్వం విద్యా సంవత్సరం మధ్యలో నిర్ణయం తీసుకోవడం ఆందోళనకు గురి చేస్తుంది గ్రేడింగ్ విధానం వల్ల ఒత్తిడికిగురి కాకుండా పరీక్షలకు సిద్ధం కావడానికి అవకాశం ఉండేది. కానీ మార్కుల విధానం వల్ల మానసికంగా ఎంతో ఒత్తిడికి గురికావాల్సి వస్తుంది

గ్రేడింగ్ విధానం కొనసాగించాలి
కొన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి: ప్రయివేటు పాఠశాల నిర్వాహకులు నార్కట్‌పల్లి



ప్రభుత్వం మధ్యంతరంగా గ్రేడింగ్ విధానం రద్దు చేసి పాత మార్కుల పద్ధతిని కొనసాగించడం వల్ల విద్యార్థులు ఉపా ధ్యాయులు మానసిక ఒత్తిడికి గురికావడం కాకుండా దాని ప్రభావం మార్కుల పైన కనిపించే అవకాశముంది. ప్రభుత్వం పునరాలోచన చేయాల్సిందిగా సూచిస్తున్నాం.

కట్టంగూర్ పశువుల సంత వేలం రూ.31.80 లక్షలు

నవతెలంగాణ -కట్టంగూర్

కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయతీ పశువుల సంత, తైబజార్ వేలాన్ని మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ చింతమల చలపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువుల సొంత వేలంలో ఐదుగురు పాల్గొనగా కట్టంగూర్ కి చెందిన చెరుకు నర్సింహ్మ రూ.31.80 లక్షలకు, తై బజార్ వేలంలో 8 మంది పాల్గొనగా కట్టంగూర్ కు చెందిన పంతంగి రాములు రూ.1.80 లక్షలకు పాట పాడి కైవసం చేసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి వడ్డకొండ అశోక్ తెలిపారు. పంచాయతీ సిబ్బంది జానకి రాములు, శ్రీనివాస్ ,సత్తయ్య వెంకన్న పాల్గొన్నారు.

మోహన్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు,ప్రముఖ కాంట్రాక్టర్ పల్లా మోహన్ రెడ్డి అనారోగ్యం తో హైదారాబాద్ గచ్చిబౌలి నందు వారి నివాసం లో మృతి చెందారు.మంగళవారం నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. సంతాపం ప్రకటించిన వారిలో మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజేందర్ రెడ్డి, వాసుదేవుల సత్యనారాయణ రెడ్డి,గడ్డంపల్లి వినయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ నాంపల్లి

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ సమావేశాల నుండి సస్పెండ్ చేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో, నిరసనలు తలపెట్టకుండా నాంపల్లి మండలంలోని బి ఆర్ ఎస్ నాయకులను మంగళవారం పొద్దున్నే ముందస్తుగా నాంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో బెల్లి సత్యం, నేరళ్ల సైదులు,నాంపల్లి బిక్షం, గంజి సంజీవ,రాము ఉన్నారు.



యువత భగత్ సింగ్ స్ఫూర్తి తో పోరాడాలి

నవతెలంగాణ - నిడమనూరు

డ్రగ్స్, గంజాయి కి వ్యతిరేకంగా యువత,పోరాటం చేయాలనీ, దేశ స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ చూపిన స్ఫూర్తితో నేడు యువత పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో లో తహసీల్దార్ జంగాల కృష్ణయ్య చేతుల మీదుగా వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నేడు దేశం లో యువత ను పట్టి పిడిస్తున్న మహమ్మారి డ్రగ్స్, గంజాయి ని తరిమి కొట్టాలన్నారు. స్వాతంత్రం,ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడ్డ డివైఎఫ్ఐ సమాజంలో ఉన్న రుగ్మతల మీద, నిరుద్యోగ సమస్యలను రూపుమాపడం కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై యువతను చైతన్యం చేస్తూ పని చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, సీఐటీయూ నాయకులు గురువయ్య, బాల నారాయణ,డివైఎఫ్ఐ నాయకులు శేఖర్, మహేష్ పుల్లయ్య వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సాగుతున్న ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-మిర్యాలగూడ టౌన్

ఈనెల 5వ తేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా సజావుగా జరుగుతున్నాయి. మరో రెండు రోజుల్లో పరీక్షలు పూర్తి కానున్నాయి. వ్యాప్తంగా ఎలాంటి సంఘటన జరగకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా డీఈ విఓ ఆధ్వర్యంలో డి ఈ సి సభ్యులు తనిఖీ బృందాలు విస్తృతంగా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని తగువిధంగా చర్యలు చేపట్టారు. నూతనంగా నియమితులైన ఇంటర్మీడియట్ కమిషనర్ తీసుకున్న చర్యలు కొంత ఇబ్బందికరంగా ఉన్న సత్ఫలితాన్నిచ్చాయి. సమాధాన పత్రాలను తపాలా కార్యాలయం తీసుకెళ్లడం కార్ల ద్వారా గాని ట్రక్కులు సహాయంతో గాని తీసుకొని పోవాలన్న నిబంధన కొంత పరీక్షల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా పరీక్ష సమయాన్ని తెలిపే గొడవలను ప్రతి పరీక్షలు హాల్లో ఏర్పాటు చేయాలంట కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులో కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయి. మంగళవారం నాడు జరిగిన ఎకనామిక్స్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్ పరీక్షలకు విద్యార్థులు హాజరైన. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క విద్యార్థి కూడా గైర్హాజరు కాలేదు.

దేవేందర్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు

నవతెలంగాణ-నకిరేకల్

మాజీ రాజ్యసభ సభ్యులు తూళ్ళ దేవేందర్ గౌడ్ 72వ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం నకిరేకల్ గౌడ సంఘం నాయకులు హైదరాబాద్ తుక్కుగూడ నివాసంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ వైద్యులు డాక్టర్ రౌతు వీరబ్రహ్మం, టీపీసీసీ ప్రచార కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ చనగాని వెంకన్న, నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ , నకిరేకల్ కౌన్సిలర్ కొండ శ్రీను గౌడ్, రాచకొండ గోపి గౌడ్ తదితరులు ఉన్నారు.

పదివిద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని శ్రీ సరస్వతి హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు నాన్న సేవా సమితి ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల శేఖర్,పాఠశాల కరస్పాండెంట్ మారపాక నరసయ్య, బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు చెట్టుపల్లి కాన్సిరాం, బిసిపి నల్లగొండ జిల్లా నాయకులు బొల్లికొండ లింగయ్య, టీఎంఎస్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి పందిరి సురేష్ (డాన్), టి ఎం ఎస్ ఎస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెట్టుపల్లి తేజోమై పాల్గొన్నారు.

కుమారస్వామి మృతికి నివాళి

నకిరేకల్ : నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు కు చెందిన సంగెం కుమారస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి, ప్రజా గాయిని వేముల పుష్ప మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కౌన్సిలర్ రాచకొండ సునీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

చెత్త డంపింగ్ యార్డ్ తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-చిట్యాల

మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో జనావాసాలకు దగ్గరగా ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డు తొలగించాలని కోరుతూ ఆగ్రామ యువకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చిట్యాల మున్సిపల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి చెత్త డంపింగ్ యార్డ్ తొలగించడానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో నివాస గృహాల మీదగా ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ ను తొలగించేందుకు అయ్యే ఖర్చుకు తన నిధులను మంజూరు చేస్తానని పనులను ప్రారంభించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెబోయిన మల్లేష్ యాదవ్, చొప్పరి లింగస్వామి, బొబ్బలి సైదులు రెడ్డి, నాగిళ్ళ రాజు, రుద్రవరం రవీందర్, రేముడాల సైదులు, మైల మల్లేష్, మధు, నవీన్, నర్సింహ ఉన్నారు.

ఆలిండియా ఖోఖో పోటీలకు లెనిన్ బాబు ఎంపిక

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ రాష్ట్రం లో వివిధ జిల్లాలలోని పలు గవర్నమెంట్ శాఖలాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు అందులో 15 మంది ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో-ఖో (పురుషులు) జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నారు.వినయ్ మార్గ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, చాణక్యపురి, న్యూఢిల్లీలో 21నుండి 24 వరకు జరగాల్సి ఉంది.ఈ పోటీలకు తెలంగాణా రాష్ట్రం లో 15 మందిని అన్ని డిపార్టు మెంట్ల నుంచి ఎంపిక చేశారు. అందులో నల్గొండ జిల్లా పెద్దవూర మండలం వెల్మగూడెం జెడ్పి హెచ్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు నిమ్మల లెనిన్ బాబు ఢిల్లీ లో జరుగ నున్న ఆల్ ఇండియా ఖోఖో పోటీలకు ఎంపిక కావడం తో మండల ప్రజలు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు చెదెల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యకం చేస్తున్నారు.

విద్యార్థినుల ప్రతిభను వెలికితీసేందుకే యువఉత్సవ్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలోయువ ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి రాంచందర్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ బాలికల డి కళాశాలలో ఏర్పాటు చేసిన యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకున్న విద్యార్థులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. కళాశాల విద్యార్థినీలు సైన్స్ ఎగ్జిబిషన్లో భాగంగా వివిధ రకాల ప్రదర్శనల్లో తమ ప్రతిభకు పదును పెట్టారన్నారు. నూతన ప్రయోగాలతో విద్యార్థినీల విజ్ఞానం పెంపొందడంతో పాటు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. యువ ఉత్సవ్లో భాగంగా కల్చరల్, మొబైల్ ఫోటో గ్యాలరీ, డ్రాయింగ్, పోయట్రి, స్పీచ్, సైన్స్ ఎగ్జిబిషన్(గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ (ఇండిజ్యూవల్) వంటి 7 రకాల పోటీల్లో విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభను కనభర్చినట్లు తెలిపారు. ప్రతిభ కనభర్చిన విద్యార్థినీలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుక్క సుమీల, నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి ప్రదీప్ సింగ్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సోషల్ జస్టిస్‌కు కేరాఫ్‌గా ప్రజాపాలన

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరు టౌను

సోషల్ జస్టిస్‌కు కేరాఫ్‌గా రాష్ట్రంలో ప్రజాపాలన ఉందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. బీసీ కులగణన బిల్లుపై ఆయన మంగళవారం మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం రెండు చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకున్నదని చెప్పారు. బీసీ కులగణనను, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఉభయసభల్లో ఆమోదించి సంచలనం సృష్టించింది.రాష్ట్రం మొత్తం కులగణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను గత నవంబర్‌లో ఏర్పాటు చేసింది. దానికి చైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావును నియమించిందని అన్నారు . కార్యదర్శిగా బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బీ సైదులును నియమించిందని, రాజ్యాంగంలోనిబంధనలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు లోబడి, స్థానిక సంస్థల వారీగా దామాషా పద్ధతిలో కల్పించాల్సిన రిజర్వేషన్లను ప్రతిపాదించాలని ఈ కమిషన్‌కు ప్రభుత్వం సూచించిందన్నారు.కులగణన సర్వే శాస్త్రీయంగా, పారదర్శకంగా జరిగిందని, దీనిపై ఎవరూ అనుమానం, అపోహ పడవద్దని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఈ సర్వే మొత్తం వెయ్యి పేజీల డాక్యుమెంట్. 2014లో జరిపిన సమగ్ర కుటుంబ సర్వేతో పోలిస్తే బీసీ జనాభా ఇప్పటి సర్వేలో పెరిగింది. అప్పటి సర్వేలో బీసీ జనాభా 51.09శాతం ఉంటే ఇప్పటి సర్వేలో 56.33శాతానికి పెరిగిందని, అలాగే, ఎస్టీ జనాభా 9.8శాతం నుంచి 10.45శాతానికి పెరిగింది. ఓసీ జనాభా 21.55శాతం నుంచి 15.79శాతానికి తగ్గిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు వివరాలు ఇవ్వనివారు మళ్లీ ఇవ్వవచ్చని ప్రభుత్వం తెలిపిందన్నారు. పేరు, కుటుంబ వివరాలు చెబితే తీసుకుంటామని స్పష్టం చేశారు.అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌కు, ఇతర మంత్రులకు ,ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సంఘటిత అసంఘటిత రంగాలలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ నెల 21న ఇందిరాపార్క్ దగ్గర జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యపిలుపునిచ్చారు మంగళవారం నల్గొండ పట్టణం నెహ్రూ గంజి లో నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం దగ్గర ఈ నెల 21 చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాధర్నా కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఎగుమతి, దిగుమతులు నిర్వహిస్తూ ప్రమాదాలకు గురైనప్పుడు ఎలాంటి నష్టపరిహారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికుల తరహా లో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఔరేశ్ మారయ్య కార్యదర్శి కాడింగు రవికుమార్ సభ్యులు నాగరాజు వీరబాబు బక్కయ్య సతీష్ పోషాలు వెంకన్న అశోక్ రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల నుంచి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని, కార్మికుల ప్రాణాలను హరిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పెద్ద సూరారం, కాజీరామారం, చిన్న సూరారం, చందన పెల్లి గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ సమావేశాలలో కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా గ్రామపంచాయతీకి సంబంధం లేకుండా కార్మికుల వ్యక్తిగత ఖాతాలో వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జంజరాల శ్రీను యూనియన్ మండల అధ్యక్షులు కాశీమల్ల రాములు నాయకులు గోవర్ధన చారి, సైదమ్మ, ముసుకు మహేష్, శ్రీను, రవి, భారతమ్మ, లింగయ్య, ధనమ్మ, కాశి మల్ల రవి పాల్గొన్నారు.

నాణ్యత లేకుండా రోడ్డు నిర్మాణ పనులు



నవతెలంగాణ-చండూరు

మండలంలోని బోడంగిపర్తి, పుల్లెంల గ్రామాల మధ్య నూతనంగా నిర్మాణం చేపడుతున్న బీటీ రోడ్డు పను లలో నాణ్యత లేకుండా ఇష్టానుసారంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న సదురు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ రోడ్డు రూ.3కోట్లా15 లక్షలతో చేపట్టారు. పుల్లెంల గ్రామం ఊరికి ఆనుకొని చెరువు కట్ట (మాసన్న) పై రోడ్డు పెకిలించకుండా వెడల్పు చేయకుండా కట్టపై మట్టిని మాత్రమే పోసి రోలర్తో తొక్కించి పనులు ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఇకనైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు వెంటనే పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి కట్టపై చేపడుతున్న రోడ్డు పనులను నాణ్యత తో పాటు రోడ్డు వెడల్పు ఉండే విధంగా చూడాలని, కాంట్రాక్టర్పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నాణ్యతలేని రోడ్డు నిర్మాణ పై అధికారులు చర్యలు తీసుకోవాలి

పుల్లెంల గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి మనోహర్ రెడ్డి



మండలంలోని పుల్లెంల,బోడంగివర్తి గ్రామాల మధ్య నూతనంగా నిర్మాణం చేపడుతున్న బీటీ రోడ్డు పనులలో నాణ్యత లేకుండా ఇష్టాను సారంగా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సంబందిత పీఆర్ డీఈ కి ఫోను ద్వారా ఫిర్యాదు చేశాను.

నాణ్యత విషయంలో రాజీపడం

పీఆర్‌డీఈ నాగేశ్వరావు

పీఆర్‌డీఈ నాగేశ్వరావును ఫోన్లో సంప్రదించగా పనులు ఇప్పుడే పనులు మొదలుపెట్టాం, నాణ్యత విషయంలో రాజు పడేదే లేదు, పనులు సక్రమంగా చేసి చూపిస్తాం.

గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- ఆర్డీఓ శ్రీదేవి

నవతెలంగాణ-చండూరు

మండలంలోని వేసవి దృష్ట్యా గ్రామాలలో నీటి ఎదటి లేకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ సెక్రెటరీలదే అని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. మంగళవారం గ్రామ సెక్యూరిటీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని గ్రామాలలో నీటి ఎదటి, త్రాగునీరు తీవ్రంగా ఉందని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. గ్రామాలలో తిరిగి సమస్యలు తెలుసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీరు సమయానుకూలంగా అందించాలన్నారు. నీటి మోటర్లు రిపేరు లేకుండా ఇప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. వేసవికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సలహాలు, సూచనలు చేశారు. వేసవికాలంలో నీటిని వృధా కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండారు యాదగిరి, తహసిల్దార్ దశరథ, సూపర్డెంట్ నరసింహ, ఎంపీ ఓ మాధవ రెడ్డి, ఆర్డబ్ల్యూస్ అధికారులు పూజిత, రామచంద్రం, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి అన్నారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కొత్త బస్టాండ్ లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ లోని ప్లాస్టిక్ ను తొలగించడంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలలో పరిశుభ్రత పై చైతన్యం తీసుకురావచ్చని పేర్కొన్నారు. అనారోగ్యానికి గురి చేసే ఎన్నో వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ సైదులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సునీల్, మల్లేష్, శృతి, ప్రీతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, స్పందన డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లా మోహన్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు,ప్రముఖ కాంట్రాక్టర్ పల్లా మోహన్ రెడ్డి అనారోగ్యం తో హైదరాబాద్ గచ్చిబౌలి నందు వారి నివాసం లో మృతి చెందారు.మంగళవారం నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి నివాళు లు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజేందర్ రెడ్డి, వాసుదేవుల సత్యనారాయణ రెడ్డి,గడ్డంపల్లి వినయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగ ఆవిష్కరణ

నవతెలంగాణ - చండూరు

స్థానిక హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మునుగోడు నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మురుకుంట్ల రాజేశ్వర శర్మ బేరం భాస్కర శర్మ ఉప్పల బాలసుబ్రమణ్య శర్మ ఉప్పల అనిల్ శర్మ ఉప్పల అనంతగిరి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చిరువెల్లి ప్రవీణ్ శర్మ వేమ వరపు వెంకటరమణ శర్మ మాడా పాపయ్య శర్మ ఉప్పల అభిలాష్ శర్మ పగిడిమర్రి శ్రీధరన్ శర్మ ఉప్పల కార్తీక్ శర్మ చిరువెల్లి హరికిషన్ శర్మ లోక వెంకటేశ్వర శర్మ పెద్ది శ్రీధర్ శర్మ పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవ తెలంగాణ- నకిరేకల్

ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ను, ఉస్మానియా యూనివర్సిటీ పై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని చలో అసెంబ్లీ చేపట్టిన నేపథ్యంలో నకిరేకల్ మండల బీఆర్ఎస్ వి నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు జిల్లా సంపత్, కందిగంటి నాగేంద్రబాబు, పొడిసెట్టి మహేష్, ముక్కామల శ్రీను యాదవ్, యాతకుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంపత్ మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పేర్కొన్నారు.

చండూరు : ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్‌బీ మండల మండల అధ్యక్షుడు వనస లింగస్వామి విమర్శించారు. మంగళవారం మండలకేంద్రంలో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ నిరసన తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో వీరమల్ల స్వామి, బాయపల్లి సతీష్ ఉన్నారు.

జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

నవతెలంగాణ-మద్రిగూడ

మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ను ఎత్తివేయాలని నామాపురం మాజీ ఎంపిటిసి ఊరు పక్క సరిత నగేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకుల గొంతు నొక్కడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.ప్రభుత్వం హామీల విషయంలో కాలయాపన చేస్తుందని రైతులకు ఇంకా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని తెలిపారు. రైతు భరోసా పై ఒక స్పష్టత లేదని, రైతు భరోసా కోసం రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారనిరైతు భరోసా అందక రైతులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రైతు భరోసా ఎప్పుడు ఇస్తారనేది చెప్పాలని డిమాండ్ చేశారు.

అడిషినల్ కలెక్టర్ పూజలు

నవతెలంగాణ -హాలియా

హాలియా లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్ సందర్శించారు. వారికి ఆలయ పాలక మండలి సభ్యులు ఘనంగా స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజారులు ఆశీర్వచనం చేశారు. అనంతరం పాలక మండలి సభ్యులు అడిషినల్ కలెక్టర్ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనుముల మండలంలోని సెటాన్సరెన్సో పాల్గొని మార్గంలో ఉన్న దేవాలయాన్ని వారు సందర్శించారు. సన్మానించిన వారిలో గౌరవ అధ్యక్షులు కాకునూరి నారాయణగౌడ్, వ్యాపారవేత్త చిట్టిపోలు యాదగిరి, మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, శివాలయ ఓం అధ్యక్షలు చెరుపల్లి ముత్యాలు, గౌని రాజారమేష్, 'పేలపూడి బాలకృష్ణ' యాద ఈదయ్య రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు నాగయ్య, బందిలి సైదులు, కేశవులు, పూజారులు రమణాచార్యులు, భీష్మాచారి తదితరులు ఉన్నారు.

అన్నప్రసాద కార్యక్రమం

నవతెలంగాణ- చండూర్

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా చివరి రోజు మంగళవారం భక్తులకు సన్ షైన్ స్కూల్ నిర్వాకులు కోడి సుష్మ వెంకన్న దంపతులు, ఏనుగు వెంకట్ రెడ్డి, కొండమీది లవ కుమార్, ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు కురుపాటి వెంకటమ్మ బోయపల్లి రాములు గౌడ్, జిల్లా నరసింహ, కారువంగ నరసింహ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- నాంపల్లి

ఎస్సీ వర్గీకరణ సాధించడంతో మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భూషిపాక ఏడుకొండలు మాదిగ, బుష్పాక లక్ష్మయ్య, నాంపల్లి మండలం అధ్యక్షుడు భూషిపాక నరేష్ మాదిగ, మండల కార్యదర్శి కొండ్రపెల్లి మహేష్ మాదిగ, యాదయ్య మాదిగ, పులిజాల శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా తాజాగా ఉండేలా చేర్పులు ,మార్పులు

- సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఓటర్ జాబితా ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా చేర్పులు ,మార్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆన్ లైన్లో రోజు వారీగా ఓటర్ నమోదు అవుతున్న ఫామ్ 6, 7, 8ల పరిష్కారం, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై మంగళవారం సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా అభ్యంతరాలు, ఓటర్ కాని విషయాలు, చిరునామా మార్పు, బదిలీలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం నిరంతరం కల్పించిందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియకే కాకుండా ఓటర్ జాబితా తయారీ, ప్రక్షాళనలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. నాయకుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. మిర్యాలగూడ, దామరచర్ల, మాడ్గులపల్లి, వేములపల్లి మండలాల తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్లాల్, సురేష్, పుష్పలత, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, జెఎ ఫణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, పందిరి అనిత, పాతూరి శరత్, బిఆర్ఎస్ నాయకులు డి. రవినాయక్, సీపీఎమ్ జిల్లా కమిటీ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, శ్రీనునాయక్, తెలంగాణ జన సమితి నాయకులు సత్యప్రకాష్ నాయుడు, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్, బిఎస్పీ పట్టణ అధ్యక్షుడు దినేష్ లు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ- త్రిపురారం

మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో మంగళవారం పదోతరగతి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో చదివి పదవ తరగతి పూర్తి చేసి వెళ్ళిపోతున్న విద్యార్థులు రోదిస్తూ వీడ్కోలు పొందారు. పదవ తరగతి పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు మంచి కోర్సులు తీసుకొని జీవితంలో స్థిర పడాలని ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య,నరసింహ స్వామి,లక్ష్మీ,మాలోత్ దశరథ్ నాయక్,శ్రీనివాస్, విజయలక్ష్మి, ఝాన్సీ,నరేందర్, లలిత, నీలిమ, తిరుపతమ్మ, రాము, విజయలక్ష్మి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సామగ్రి పంపిణీ

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

నార్కట్ పల్లి మండలంలోని నెమ్మాని గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలోపరీక్ష ప్యాడ్లు, పెన్నులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.నీరజ గారితో కలిసి విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనేటప్పుడు భయంతో కాకుండా భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా లక్ష్యాన్ని పెట్టుకొని ప్రశాంతంగా ఓంపట్టుదలతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ బుర్రి ఎల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,పద్మజ, మాధవి లత, పద్మావతి ,అరుణ ,నరసింహ, శ్రీనివాస్ ,గోవర్ధన చారి ,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్‌రెడ్డి సందర్శించి, పూలమాలలేసి నివాళు లర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.10వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నవీన్‌కుమార్, ఆలకుంట్లరాజు, ఆవుల పర్వతాలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సుర్వి బాలరాజు, ఓర్స్ తిరుమలయ్య, సుర్వి అశోక్, ముత్యాల శివ, నోముల వంశీ,చిప్పలపల్లి పరశురాములు,చిప్పలపల్లి కిష్టయ్య, చిప్పలపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజు శ్రీమాన్ అరవింద చార్యులు శ్రీమాన్ కృష్ణమాచార్యులుచే స్వస్తి వాచనం, విన్నపాలు, బాల భోగం, తీర్థ గోష్టి, నిత్య హోమం, శ్రీ సుదర్శన నరసింహ హోమం, స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భోజన వసతి, తాగునీరు అందించారు. దేవాలయం చుట్టూ చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చకిలం కృష్ణ కుమార్, కమిటీ సభ్యులు డాక్టర్ ఆదుర్తి రామయ్య, బండి కృష్ణమోహన్, మురళీకృష్ణ, యలగబోయిన శ్రీరాములు, శంకరాచారి, నరసయ్య శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



వెదిరె పూలమ్మ ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ- మునుగోడు

వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎల్లప్పుడూ పాఠశాలలో చిరస్మరణీయంగా ఉంటాయని అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ అన్నారు. మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథి హాజరైన వెదిరె పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరె విజేందర్ రెడ్డి కి పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఊరు బాగుండాలి అంటే చదువు ఉండాలి, చదువు ఉండాలి అంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందాలి అనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తూ కొంపల్లి హైస్కూల్, హైస్కూల్ విద్యార్థుల అవసరాలను తీరుస్తూ , మునుగోడు మండలంలోనే కొంపల్లి హైస్కూల్ ను ముందంజలో ఉండే విధంగా తమ వంతు కృషి వెదిరె బ్రదర్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మొగుదాల శ్యామల,వీరమళ్ల సురేష్, హైస్కూల్ ఉపాధ్యాయ బృందం, డా. సంకు. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల చిరకాల కోరిక ఏబీసీడీ వర్గీకరణ

నవతెలంగాణ-భువనగిరి

మాదిగల చిరకాల కోరిక ఏబీసీడీ వర్గీకరణ కోసం రాష్ట్ర అసెంబ్లీలో బిల్లులు చట్టబద్ధత కల్పించినందుకు ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 30 ఏండ్లుగా అలుపెరుగని పోరాటంలో అమరులైన త్యాగ ఫలితమే ఈనాటి ఏబీసీడీ వర్గీకరణ అని పేర్కొన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి తను ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ కట్టుబడి ఉండడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ళ రమేష్ మాదిగ, రుషిమహేష్,బహిరపాక నాగరాజు, బొట్ల శ్రీనివాస్, ,సంఘ స్వామి, కొంపల్లివెంకట్, వెల్మజాలయాదయ్య, బైరపాక సురేష్ పాల్గొన్నారు.

ఎండిపోయిన పంటపొలాల పరిశీలన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో కట్కూరి రవి రైతు పంట ఎండిపోయి కోడలు మేపుకుంటున్న పరిస్థితి ఏర్పడ్డదని సీపీఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ అన్నారు.మంగళవారం కొల్లూరు గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆయన్ను పరామర్శించారు. మందనపెల్లి,నల్ల పోచమ్మ చెరువు నిప్పితే మందనపెల్లి రైతులకు,కొల్లూరు రైతులకు, శారాజీపేట రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెద్దు ఆంజనేయులు,దారా ఒదయ్య,ఐలయ్య,శ్రీను, చంద్రయ్య,నరసయ్య,బాలనర్సయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-చిలుకూరు

కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకుఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న నాయకులను పరామర్శించి అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు, మేరిగా రామారావు, కందుకూరు పెద్ద వెంకటేశ్వర్లు, సిద్దెల రాములు, కందుకూరి శ్రీను, కాంపాటి నాగరాజు, కందుకూరి అఖిల్, ముదిగొండ బాలు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడానికి స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-తిరుమలగిరి

బీసీల రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని ఆయన ప్రకటించారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై జరిపే పోరాటం తదితర కార్యాచరణ పై తమ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, ఇతర బీసీ సంక్షేమ సంఘం నాయకుల సమక్షంలో ఈ రోజు హైదరాబాదులో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తదుపరి వివరాలు వెల్లడిస్తారని ఆయన తెలిపారు.

స్వపరి పాలన, వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తొండ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన, వీడ్కోలు సమావేశం మంగళవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామం ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన, వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రిగా ఎర్రగోళ్ల నితిన్, ఎమ్మెల్యేగా చెరుకు శృతి, కలెక్టర్గా బి ప్రార్ధన,డి. ఇ.ఓ గా జేరిపోతుల సింధు, ఎంఈఓగా బాస్కుల దిలీప్, ప్రధానోపాధ్యాయురాలుగా భాష్పాల మల్లీశ్వరి, ఏ ఏ పీ సి చైర్మన్గా జంపాల హిందూ, వివిధ ఉపాధ్యాయ పదవులకు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు ఐ శాంతయ్య పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి వెంకటేశ్వర్లు, వీరన్నవెంకటి, సైదులు, రఘుపతి,రాజు, నాగయ్య పీఈటి వెంకన్న పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవ ప్రచారరథం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడ టౌన్

వేద పండితుల తిథి నక్షత్రం ప్రకారం ఈనెల 21న జరిగే కోదాడ నాభిశీల శీతల మాత (బొడ్రాయి) ఏడవ వార్షికోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమాల్లో పట్టణ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పలువురు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పున ప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ వార్షికోత్సవ ప్రచార రథాన్ని బొడ్రాయి వద్ద వారు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. బొడ్రాయి పున ప్రతిష్ఠ జరిగిన నాటి నుండి కోదాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు. పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాల తో తరలివచ్చి జలాభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి బొడ్రాయి వార్షికోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, పున ప్రతిష్ఠ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

20న బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముందుగా జనగాం బైపాస్ రోడ్డు నుండి జిల్లా పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ ఉంటుంది కావున అందరూ సకాలంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, దొంగరి శ్రీనివాస్ మండల నాయకులు తునికి సాయిలు,గాజుల యాదగిరి, గోపగాని రమేష్, మాజీ సర్పంచులు యాకు నాయక్,మార్నింగ్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, విజయ్, ప్రసాద్, యాకన్న పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

నవతెలంగాణ-మునగాల

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీక రణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1,గ్రూప్ 2,గ్రూప్ 3 ఉద్యోగ నియ మాకాలను నిలుపుదల చేయాల ని,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శు లు కొత్తపల్లి అంజయ్యపాతకోట్ల నాగరాజు డిమాండ్ చేశారు.ము నగాల లో చేపట్టిన నిరసన దీక్ష లు ఆరవ రోజుకు చేరాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ఎస్సీ వర్గీకరణచేయడంతోపాటు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు ఎస్సీ వర్గీకరణ చేయకుండా రిజ ర్వేషన్లు కేటాయించకుండా ఉద్యో గ నియామక ఫలితాలను విడుద ల చేయడం ఎమిటని ప్రశ్నించారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఎ స్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగనియామకాలను చేపట్టా లని సూచించారు.ఈ కార్యక్రమం లో గుడిపూడి కనకయ్య, ఎల్. శీ ను,జిల్లేపల్లి ఎల్లేశ్వరావు, మాస్టిన్ సంఘం మండలఅధ్యక్షులు గోపి, ఉపాధ్యక్షులు వెంకన్న,నాగేల్లి శ్రీ ను,రాంబాబు, పొన్నాల ప్రవీణ్, చిన్న గోపి,నాగెల్లి సాయికుమార్, బాలునాయక్,కంభంపాటి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ముందుచూపు లేమితో ఎండిన పంటలు

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వ ముందుచూపు లేమితో తుంగతుర్తి ప్రాంతంలో పంటలు ఎండిపోయాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆరోపించారు. మంగళవారం బీఆర్ఎస్ బృందం ఆధ్వర్యంలో తుంగతుర్తి మండలంలోని ఎండిపోయిన పంటలను పరిశీలించి మాట్లాడారు. రైతాంగాన్ని ఆదుకోవాలనే ముందు చూపు కాంగ్రెస్ సర్కారుకు లేకపోవడంతో రాష్ట్రంలో సాగునీరు లేక చెరువులు కుంటలు రిజర్వాయర్లు అడుగంటిపోయి రైతులు



అన్నమో రామచంద్రా అంటున్నారని తెలిపారు. పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత మూడు రోజుల క్రితం తుంగతుర్తిలో సభకు హాజరైన మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు ఈ ప్రాంత రైతాంగం యొక్క గోడు వినబడలేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గానీ, భారీ నీటిపారుదల శాఖ మంత్రి గానీ రైతులకు భరోసా ఇచ్చే ఏ ఒక్క ప్రకటన చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,కేతిరెడ్డి గోపాల్ రెడ్డి,దొంగరి శ్రీనివాస్, మండల నాయకులు తునికి సాయిలు, గుణగంటి యాదగిరి,వెంకట్,గాజుల యాదగిరి,గోపగాని రమేష్ గౌడ్, రాములు, రవి, దాసు, భాస్కర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

ఈనెల 20వ తేదీన టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా డీఈవో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి కోరారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విరామ సమయంలో నిరసన తెలిపి ఆయన మాట్లాడుతూ 2023- 24 విద్యా సంవత్సరంలో నిర్వహించినటువంటి పదవ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలను మూల్యాంకనం చేసినటువంటి ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ నేటికీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయిపోయి సంవత్సరం దాటి రెండో సంవత్సరం మళ్లీ10వ తరగతి పేపర్లు దిద్దే ప్రక్రియ ఆరంభమవుతున్నప్పటికీ నేటికి ఉపాధ్యాయులకు ప్రభుత్వం రెమ్యూనరేషన్ ఇప్పటికైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సపావత్ భాను ప్రకాష్, మండల ఉపాధ్యక్షులు శ్రీదేవి, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కోడి నరేందర్, విద్యార్థిని విద్యార్థుల మండల మహిళా కన్వీనర్ శోభారాణి, మండల కార్యకర్తలు నజీరుద్దీన్, నాగార్జున, సుధాకర్, డి. కోటయ్య, శంకరయ్య, మధుసూదన్, శ్రీకాంత్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ - నిడమనూరు

మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిడమనూరులో మంగళవారం జిల్లా జాయింట్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు మాట్లాడుతూ మండలం లోని నూరెపల్లి,ముకుందాపురం, రేగులగడ్డ, ఊట్కూరు తదితర అనేక గ్రామాలలో పేదలకు ఇండ్లస్థలాల కోసం భూమిని కొనుగోలు చేసి నేటికీ పంపిణీ చేయలేదన్నారు. ప్రత్యేక అధికారుల పాలన లో గ్రామాలలో పారిశుధ్యం అస్తవ్యస్తం గా తయారైందని వారన్నారు.వేసవిలో గ్రామాలలో మంచినీటి సమస్యలు లేకుండా చూడాలని,ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాలలో ప్రారంభించి, కనీస వేతనం అమలు చేయాలని, వేసవిలో పని ప్రదేశంలో వసతులు కల్పించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే ఇచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, వెంపటి మహేష్, విజుమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

మార్చి 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరుకానున్న ముఖ్య కార్యకర్తల సమావేశాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్యకర్తల సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారని, మొదటగా ఈ నెల 20 న సూర్యాపేట జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, జిల్లా నాయకులు దూపటి రవి, నరోత్తం రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, షకీల్ పాషా, రవీందర్, మొదెపు సురేందర్, యాకుబ్ నాయక్, బర్ల ఎంకన్న, కందుకూరి బాబు,కోటగిరి నరేష్, దయాయాదవ్ నాగరాజు, మల్లయ్య, రమేష్, భూతం రవి, దేవా పాల్గొన్నారు.

వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న గ్రహీత అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాలు జిల్లాలో జయప్రదం చేయాలని శతజయంతి ఉత్సవాల కన్వీనర్ ఆకుల విజయ అన్నారు. మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయంలో జరిగిన మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సరం పాటు వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. వాజపేయి రాజకీయాలలో విలువలను పాటించి, అందరికి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా లో వాజ్ పేయి పర్యటించిన ప్రాంతాలలో ఆయనను కలిసిన నాయకులు, ఉపాధ్యాయులు, సామాజిక సేవా పరులను కలిసి వారితో వాజ్ పేయి జరిపిన సంభాషణలను గుర్తు చేసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా బిజెపి అభిమానులు, కవులు, కళాకారులను కలిసి విద్యావేత్తలను కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రములో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి ఘనవిజయం సాధించిందని, 2028 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రములో కాషాయం జెండా ఎగరడం ఖాయమని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, కన్వీనర్ కర్నాటి కిషన్, నాయకులు చల్లమల్ల నరసింహ, యశ్వంత్ కుమార్, గజ్జల వెంకటరెడ్డి, సాయిబాబా, రంగరాజు రుక్మారావు, కనగల వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించాలి

నవతెలంగాణ-చింతలపాలెం

పబ్లిక్ పరీక్షల నందు గవర్నమెంట్ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ నగేష్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తమ్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్‌ను మండల యువజన నాయకులు తోట శ్రవణ్ సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో చాలా బాగా చదివి అందరూ మంచి మార్కులు తెచ్చుకోవాలని, ఎటువంటి భయం లేకుండా పరీక్షలు చాలా బాగా రాసి, ఉత్తీర్ణులు కావాలని, జీవితంలో ఉన్నత స్థానం పొందాలంటే ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉండాలని, అబ్దుల్ కలాం గారు చెప్పినట్టు మన జననం సాధారణమైనదే కావొచ్చు కానీ మన మరణం చరిత్ర సృష్టించేలా ఉండాలని, ఉన్నత స్థానం పొందాలంటే ఉన్నతమైన కలలే కనాలని, ఆ దిశగా కృషి చేసి, తల్లి దండ్రులు పేర్లను నిలబెట్టాలని, చదువుకునే క్రమంలో కష్టాలు వస్తుంటాయని, వాటిని తట్టుకొని నిలబడితేనే ఉన్నతమైన స్థానం, జీవితం లభిస్తుందని, చెడు వ్యసనలకు దూరంగా ఉండి, సమాజంలో బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని, విద్యార్థులకు ముందస్తు శుభాకాంక్షలను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూక్యా నాగు నాయక్, నక్కగూడెం మాజీ ఉపసర్పంచ్ కందిబండ నరేష్, కొమ్మనబోయిన నాగరాజు, భూక్య నాగేంద్రబాబు, దొంగరి పాపారావు, శేఖర్, చిట్టి బాబు, చెంచాయా, గోపి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.